పబ్లిక్ వ్యూ
(PRGI NO: APTEL / 2023 / 88653)
తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలుగు పత్రికారంగంలో సంచలన వార్తలతో దూసుకెళ్తున్న పబ్లిక్ వ్యూ తెలుగు దినపత్రికకు అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రిపోర్టర్లు కావలెను.

మీ రెజ్యూమ్ కింద వాట్సాప్ నెంబర్ కు పంపండి
9701132982

(PRGI NO: APTEL / 2023 / 88653)

# పబ్లిక్ వ్యూ

తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY

సంపుటి : 2 సంచిక : 311 పేజీలు :8 సంపాదకులు : చిరికి లోకేశ్వరరావు ప్రచురణ : అనకాపల్లి ఆదివారం 26 జూలై 2026 వెల : 5/-రూ॥

VOLUME :2 ISSUE :311 PAGES :8 EDITOR : CHIRIKI LOKESWARA RAO PUBLISHED FROM :ANAKAPALLI SUN 26 JULY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Kakinada,Eluru,Vijayawada,Guntur, Ongole, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



## పొగాకు సంక్షోభంపై కేంద్రం దృష్టి..

### శాశ్వత పరిష్కారానికి సీఎం చంద్రబాబు పట్టు

- పొగాకు రైతుల సమస్యలపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం
- తాత్కాలిక ఉపశమనం కాదు, శాశ్వత పరిష్కారం కావాలన్న సీఎం
- రైతులను ఆదుకునేందుకు కేంద్ర బృందం మూడు ప్రతిపాదనలు
- బయ్యర్లతో కేంద్ర మంత్రి పెమ్మసాని చర్చలు.. సోమవారం మరోసారి సమావేశం

పబ్లిక్ వ్యూ డెస్క్:రాష్ట్రంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు జరిపిన నిరంతర సంప్రదింపుల ఫలితంగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఉన్నతస్థాయి బృందాన్ని రాష్ట్రానికి పంపింది. శనివారం కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర వాణిజ్య శాఖ అదనపు

- మిగతా 2లో

## ఎల్-నినో కారణంగా తీవ్ర నీటి కొరత.. మంత్రి నిమ్మల రామానాయుడు కీలక ఆదేశాలు

- గోదావరి, కృష్ణా డెల్టాల ఇరిగేషన్ అధికారులతో నిమ్మల ఉన్నత స్థాయి సమీక్ష
- మెరక ప్రాంత రైతులు కూడా ఆరుతడి పంటలకే ప్రాధాన్యతనివ్వాలని సూచన
- పులిచింతల, పట్టిసీమ నీళ్లను తాగునీటి అవసరాలకు భద్రపరుచుకోవాలన్న మంత్రి



రాష్ట్రంలో రైతుల ప్రయోజ నాలను రక్షించేం దుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పరి పూర్ణ సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానా యుడు ఆదేశించారు. గోదావరి, కృష్ణా డెల్టాల


- మిగతా 2లో



## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

### నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన

- నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్న డిమాండ్
- కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో 26 రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ఆమరణ దీక్ష
- ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ సైతం రాజీనామాపై గట్టిగా డిమాండ్
- లోక్‌సభ, రాజ్యసభల్లో కాంగ్రెస్ తీవ్ర నిరసనలు
- మరోసారి దేశవ్యాప్త నిరసనలకు కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు
- RSS చీఫ్ మోహన్ భగవత్ స్పందిస్తూ 'పట్టువిడుపులు ఉండాలి' అని వ్యాఖ్య





### యువత ఆగ్రహానికి చివరకు కీలక పరిణామం

యువత ఆందోళనలు, ప్రజల నిరసనల మధ్య విధిలేని పరిస్థితుల్లో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.

- నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ తప్పుకొంటున్నట్లు ప్రకటన
- గత కొన్నిరోజుల పరిణామాలు బాధించాయని వ్యాఖ్య
- వ్యక్తిగత ప్రతిష్ఠకు పోవడం లేదని వెల్లడి
- యువత ఆకాంక్షలను గౌరవిస్తున్నట్లు లేఖలో పేర్కొన్న వైనం
- మోదీకి రాజీనామా పత్రాన్ని పంపిన ప్రధాన్

వివరాలు 2లో..



యువత గళం ఆగదు..
న్యాయం వచ్చే వరకు పోరాటం ఆగదు!

నీట్‌లో న్యాయం కావాలి
లీక్‌లకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి!

## ఇది యువత సాధించిన విజయం

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రియాంక గాంధీ

- నీట్-యూజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- ఇది యువత సాధించిన విజయమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హర్షం
- యువత గొంతును ఎప్పటికీ ఎవరూ అణచివేయలేరని ప్రియాంక వ్యాఖ్య



- మిగతా 2లో

## యువతనే దేశ భవిష్యత్.. ఇక మోడీ గతం

నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు.

- మిగతా 2లో



## ఉద్యోగాలే పోతాయంటే.. ఏఐ విజయం ఎవరికి కావాలి?

- ఏఐపై ప్రజల నమ్మకం తగ్గిందన్న నాదెళ్ల
- ఉద్యోగాలు పోతాయనే భయమే ప్రధాన కారణమని వివరణ
- ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు చూపించాలని సూచన
- కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు ఏఐ ఉపయోగపడాలని హితవు

- మిగతా 2లో





## ప్రధాన్ రాజీనామాకు ఆమోదం.. విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి

పబ్లిక్ వ్యూ డెస్క్: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ( రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాజాగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దీనిని ఆమోదించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రధానమంత్రి సూచన మేరకు రాష్ట్రపతి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

- మిగతా 2లో



## ఎర్రచందనం స్మగ్లింగ్‌కు సహకరిస్తే ఉపేక్షించం

పబ్లిక్ వ్యూ డెస్క్:: ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. స్మగ్లింగ్‌ను అడ్డుకునేందుకు కఠినమైన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సీడ్‌బాల్స్ పంపిణీపై అటవీశాఖ అధికారులతో శనివారం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు.

- మిగతా 2లో





## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయొద్దు

- నీట్ వివాదంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- వ్యక్తి పూజతోనే దేశం నాశనమైందని, తనను హీరో చేయొద్దని కోరిన అభిజీత్ దీప్కే
- ఇది తొలి వికెట్ మాత్రమే, విద్యా వ్యవస్థను మార్చే వరకు పోరాటం ఆగదన్న దీప్కే
- ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ 'మామూ, తెల్లారింది' అంటూ వ్యంగ్యాస్త్రాలు
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం, ఆందోళనకారులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్

పబ్లిక్ వ్యూ డెస్క్:నీట్ పరీక్షల లీకేజీ వివాదం చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేయగా, ఈ పరిణామంపై ఉద్యమానికి నాయకత్వం వహించిన 'కాక్రోజ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు

- మిగతా 2లో




## దీక్ష విరమించిన సోనమ్ వాంగ్ చుక్.. విద్యావ్యవస్థలో భారీ ప్రక్షాళన జరగాలని ఆకాంక్ష

- విద్యావ్యవస్థలో భారీ మార్పులు కావాలి
- ఇది జెడ్ జెడ్ విజయం అని ప్రశంస:వాంగ్ చుక్
- విద్యావవస్థలో మార్పులపై కేంద్రం దృష్టిపెట్టాలన్న వాంగ్ చుక్

పబ్లిక్ వ్యూ డెస్క్: యువత డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చడంతో నిరాహార దీక్ష విరమించారు సోనమ్ వాంగ్ చుక్. జెన్ జెడ్ విజయంపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్యంలో ఇది అతిపెద్ద విజయం అన్నారు. ఈ పరిణామంతో న్యూ ఇండియాకు తొలి అడుగు పడిందన్నారు. ఇక విద్యావ్యవస్థలో భారీగా ప్రక్షాళన జరగాల్సి ఉంది.. కేంద్ర ప్రభుత్వం ఆదిశగా దృష్టి పెడుతుందని ఆశిస్తున్నామన్నారు సోనమ్ వాంగ్ చుక్. అంతకుముందుకు జెన్ జెడ్ యువతకు శుభాకాంక్షలు తెలిపారు సోనమ్ వాంగ్ చుక్. నిరసనలో పాల్గొన్న

- మిగతా 2లో

## ఆగస్టు నుంచి 'సంజీవని'.. సద్వినియోగం చేసుకోండి





- ఆగస్టు నుంచి ఏపీలో సంజీవని ఆరోగ్య పథకం అమలు
- ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్
- వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ
- గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శ
- పరదాలు కట్టకుండా ప్రజల మధ్యకు వస్తున్నానన్న చంద్రబాబు

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సంజీవని' పథకాన్ని ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "మీ ఆరోగ్యం.. మీ బాధ్యత" అని ప్రజలకు పిలుపునిచ్చిన ఆయన, ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమం బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఆధునిక సాంకేతికతను జోడించి రూపొందించిన ఈ ప్రాజెక్టు విశిష్టతలను ప్రజలకు వివరించారు.

- మిగతా 2లో

# కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా

దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్, పరీక్షల అక్రమాలపై కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి సమర్పించిన ఆయన.. దేశ యువత ఆకాంక్షలను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ.. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణల కోసం పనిచేస్తున్నానని పేర్కొన్నారు. నీట్-యూజీ పరీక్షలో అక్రమాలు వెలుగులోకి రాగానే కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిందని, పరీక్షను రద్దు చేసి రీ-ఎగ్జామ్ నిర్వహించిందని గుర్తు చేశారు. వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

20 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేశాయని ప్రధాన్ చెప్పారు. పరీక్షా మాఫియా వల్ల ఒక్క ప్రతిభావంతుడికీ అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో మొదటి రోజు నుంచే తాను బాధ్యత తీసుకున్నానని తెలిపారు. అయితే రీ-ఎగ్జామ్ ఫలితాల సమయంలో కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. గత పది రోజులుగా జరిగిన పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని, ఇది వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని ప్రధాన్ స్పష్టం చేశారు. జంతర్‌మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, దేశ వ్యతిరేక శక్తులు ఈ అంశాన్ని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా కాపాడేందుకు, వారు చదువుపై దృష్టి పెట్టేలా చేయడానికే తాను రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, ప్రజాసేవను ఇకముందు కూడా కొనసాగిస్తానని పేర్కొన్నారు.

కొందరు నిరుద్యోగులను ఉద్దేశించి సీజేఐ చేసిన వ్యాఖ్యలతో పుట్టిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ).. నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలో అవకతవకలపై 2026 జూన్ నుంచి ఉద్యమం మొదలుపెట్టింది. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజుల నిరాహార దీక్షతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. ఢిల్లీలోని జంతర్‌మంత్ వేదికగా సాగిన ఈ పోరు అనతి కాలంలో అనూహ్య ఆదరణను సొంతం చేసుకుంది. జులై 20న పార్లమెంట్ ముట్టడి లక్ష్యంగా తలపెట్టిన 'చలో సంసద్' కార్యక్రమంతో ఉద్యమం మరో స్థాయికి చేరింది. పోలీసుల లాఠీఛార్జి, వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించడం వంటి పరిణామాలతో దేశవ్యాప్తంగా యువత, ప్రముఖులు తమ గొంతుకను వినిపించారు.

దీంతో దిగొచ్చిన కేంద్రం విద్యార్థులతో చర్చలు ప్రారంభించింది. స్వయంగా ప్రధాని ఉద్యమాన్ని చల్లార్చేందుకు ప్రకటనలు చేశారు. నీట్ పేపర్ లీక్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేపర్ లీక్ కేసులను వేగంగా విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే సంబంధిత చట్టాలను సైతం కఠినతరం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులతో శుక్రవారం రెండు దఫాలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లను ఉంచారు. వాటిలో నీట్ పేపర్ లీక్ వల్ల చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసన చేపట్టిన విద్యార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోబోమని హామీ వంటి వాటికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. దీంతో వాంగ్‌చుక్ సైతం తన దీక్షను విరమించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో మాత్రం సంశయించింది. కానీ, విద్యార్థులు ఆ విషయంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పడంతో మంత్రి రాజీనామా చేయక తప్పలేదు.

# ఇది యువత సాధించిన విజయం

నీట్-యూజీ పరీక్షల అవకతవకల వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని, వారి గొంతును ఎవరూ, ఎప్పటికీ అణచివేయలేరని ఆమె స్పష్టం చేశారు.

శనివారం తన లోక్‌సభ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడిన ప్రియాంక గాంధీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వార్త తనను కొంత భావోద్వేగానికి గురిచేసిందని తెలిపారు. "గత పది, పన్నెండేళ్లుగా మన యువత ఎప్పుడు చైతన్యవంతమవుతుందా అని నేను అనేకసార్లు నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నేడు దేశ యువత గళం విప్పింది, వారి గొంతు వినిపించింది. ఇది ఎంతో సంతోషకరమైన విషయం" అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పిస్తూ, "ఆర్ఎస్ఎస్ తన భావజాలంతో మొత్తం విద్యా వ్యవస్థను నింపేస్తోంది. మన పూర్వీకుల సిద్ధాంతాలను ప్రణాళికాబద్ధంగా నాశనం చేస్తున్నారు. నిరసన తెలిపిన వారిపై అధికార బలాన్ని ప్రయోగించారు. అయితే, ప్రజలే అత్యంత శక్తివంతులని ప్రతి పాలకుడూ ఈ ఘటన ద్వారా గుణపాఠం నేర్చుకోవాలి. ఈ రోజు మన దేశాన్ని మనం తిరిగి నిలబెట్టుకుంటున్నాం" అని ఆమె వ్యాఖ్యానించారు.

నీట్-యూజీ పేపర్ లీక్ ఆరోపణలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ మద్దతుతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు ఉద్ధృతంగా జరిగాయి. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలన్నది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రజాస్వామ్య విజయంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సోనమ్ వాంగ్‌చుక్ అభివర్ణించారు.

# యువతనే దేశ భవిష్యత్.. ఇక మోడీ గతం

- మొదటి పేజీ తరువాయి

ఇది విద్యార్థుల సాధించిన విజ యమని కొనియాడారు. విద్యార్థులే నిజమైన దేశభక్తులని అభివర్ణించారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన విద్యార్థుల పోరాట పటిమకు హ్యాట్సాఫ్ చెప్పారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల పోరాటం చూస్తే గర్వంగా ఉందన్నారు. దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో తొలి అడుగు పడిందని అన్నారు. ఈ చర్యతోనైనా విద్యా వ్యవస్థలో మార్పులు వస్తాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల మూడు డిమాండ్ లలో ఒకటి నెరవేరిందని.. మరో రెండు డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు దమనకాండ కొనసాగించడంపై ప్రధాని మోడీ దేశ యువతకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అలాగే, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్?పై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. యువతనే దేశ భవిష్యత్ అని.. మోడీ ఇక గతమని రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతం భవిష్యత్తుతో ఇక ఎప్పటికీ పోరాడలేదని కీలక వ్యాఖ్యలు చేశారు.

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా:**

నీట్ పేపర్ లీకేజీ, విద్యా వ్యవస్థలోని అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢిల్లీలోని జంతర్ మంతర్?లో కాక్రోచ్ జనతా పార్టీ భారీ నిరసన కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. సీజేపీ నిరసనకు మద్దతుగా ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ ఆమరణ నిరహార దీక్ష చేపట్టారు. మరోవైపు.. ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు జులై 20న కాక్రోచ్ పార్టీ పార్లమెంట్ మార్చ్ (చలో సంసద్) కార్యక్రమం చేపట్టింది. ఈ చలో పార్లమెంట్ కార్యక్రమం తీవ్ర హింసాత్మకంగా మారింది. సీజేపీ నిరసనకారులపై పోలీసులు దమనకాండ కొనసాగించారు. విద్యార్థులపై విచక్షణరహితంగా లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్ ప్రయోగించారు. పోలీసుల దాడిలో పదుల సంఖ్యలో నిరసనకారులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. నిరసనకారులపై దాడికి నిరసనగా కాంగ్రెస్ తో పాటు ప్రతిపక్ష పార్టీలు రంగంలోకి దిగాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజులుగా పార్లమెంట్?ను స్తంభింపజేశాయి ప్రతిపక్షాలు. ఓ వైపు సీజేపీ.. మరోవైపు ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వం తీవ్ర ఒత్తడి నెలకొంది. దీంతో చేసేదేమి లేక సీజేపీ, ప్రతిపక్షాల ఒత్తిడికి తలొగ్గి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయొద్దు

- మొదటి పేజీ తరువాయి

అభిజీత్ దీప్కే తీవ్రంగా, భావోద్వేగంగా స్పందించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు తనను హీరోగా కీర్తించవద్దని, ఆ ఘనత తనది కాదని ఆయన స్పష్టం చేశారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయకండి. దయచేసి ఆ తప్పు చేయొద్దు. ఒక వ్యక్తిని హీరోను చేయడం వల్లే ఈ దేశం నాశనమైంది. ఒక వ్యక్తిని రాజ్యాంగం కంటే, వ్యవస్థల కంటే గొప్పవాడిని చేశారు. సమస్య కంటే వ్యక్తిని గొప్పగా చూసినప్పుడు, ఆ వ్యక్తి దేశాన్ని నాశనం చేయక తప్పదు. కాబట్టి ఎవరూ నన్ను హీరోను చేయవద్దు. నినాదాలు చేయాలనుకుంటే 'భారత్ మాతా కీ జై', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదించండి" అని జంతర్ మంతర్ వద్ద గుమిగూడిన విద్యార్థులను ఉద్దేశించి దీప్కే అన్నారు. ప్రధాని మోదీని ఉద్దేశించి "సుబహ్ హో గయా మామూ" (మామా, తెల్లారింది) అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "ఇప్పుడు ప్రజాస్వామ్యానికి ఉదయం అయింది. దేశ ప్రజలు మేల్కొన్నారు. నేను చెప్పినట్లే ఇది తొలి వికెట్ మాత్రమే. ఇక్కడితో మేము ఆగబోము. ఇది కేవలం ఆరంభం మాత్రమే," అని ఆయన హెచ్చరించారు. ఈ విజయం సామాన్యుడిదని, వ్యవస్థ సృష్టించిన మురికి గుంట నుంచి బయటకు వచ్చిన 'బొద్దింకల' విజయమని అభివర్ణించారు. ఇది దేశ యువత, భవిష్యత్తు, భారతదేశ కలకు దక్కిన విజయమని పేర్కొన్నారు.

ఇక, యువతను కాక్రోచ్ లంటూ వ్యాఖ్యానించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని దీప్కే అన్నారు. ఆయన వల్లే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా సాధ్యమైందని వ్యాఖ్యానించారు. గత 36 రోజులుగా 45 డిగ్రీల ఎండలో, వర్షంలో, పోలీసులు నీళ్లు, ఆహారం నిలిపివేసినా మొక్కవోని దీక్షతో పోరాడిన విద్యార్థులకు, వాలంటీర్లకు దీప్కే సెల్యూట్ చేశారు. ఈ దేశం ఎవరో ఒకరి మనసు ప్రకారం కాదని, రాజ్యాంగం ప్రకారమే నడుస్తుందని విద్యార్థులు నిరూపించారని ప్రశంసించారు. "ఒకప్పుడు జంతర్ మంతర్ వద్ద స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలతో పోరాడాం. ఇప్పుడు నల్లదొరలను తరిమికొట్టాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ పోరాటం ఇంకా ముగియలేదని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. ప్రభుత్వంతో ఇంకా చర్చలు జరగాల్సి ఉందని తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఆమోదం, నీట్ వివాదంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి నష్టపరిహారం, ఆందోళనకారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక హామీ తీసుకుంటామని ప్రకటించారు. విద్యా వ్యవస్థను సమూలంగా మార్చే వరకు తమ పోరాటం ఆగదని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఈ ఉద్యమంలో పోలీసు లాఠీ దెబ్బలు తిన్న విద్యార్థులను స్మరించుకుంటూ ఈ సాయంత్రం దేశవ్యాప్తంగా శాంతియుత కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## ఎల్-నినో కారణంగా తీవ్ర నీటి కొరత.. మంత్రి నిమ్మల రామానాయుడు కీలక ఆదేశాలు

- మొదటి పేజీ తరువాయి

ఇరిగేషన్ సీఈలు, ఎస్ఈలతో ఈరోజు నిర్వహించిన ఉన్నత స్థాయి టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఎల్-నినో ప్రభావం, క్లిష్టమైన నీటి కొరత దృష్ట్యా ఇరిగేషన్ శాఖలోని పైస్థాయి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అందరి సెలవులను రద్దు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. పుష్కర కాలువ, ఏలేరు వ్యవస్థ ద్వారా తూర్పుగోదావరి, కాకినాడ, విశాఖ జిల్లాల్లో దాదాపు 55 లక్షల మందికి తాగునీరు అందించాల్సి ఉందని... అందుకే ఈ నీటిని తాగునీటికి, ఆరుతడి పంటలకే వినియోగించాలని సూచించారు. సీలేరు జలాలను గోదావరి డెల్టా ఖరీఫ్ అవసరాల కోసం వాడుతున్నామని, మెరక ప్రాంత రైతులు కూడా ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే గోదావరి ప్రధాన కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూస్తూ, పోలవరం కుడి కాలువ నీరు వృథా కాకుండా కృష్ణా డెల్టాకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇక కృష్ణా డెల్టా పరిధిలో నాగార్జున సాగర్ నిండకుండానే వరి సాగు చేస్తే ఆ ప్రాంత రైతులు పంట నష్టపోయే ప్రమాదం ఉందని మంత్రి హెచ్చరించారు. ఈ సీజన్‌లో సాగర్‌కు నీళ్లు రాకపోతే 2027 జూన్ వరకు పులిచింతల, పట్టిసీమ నీళ్లను తాగునీటి అవసరాలకే భద్రపరచుకోవాలని స్పష్టం చేశారు. పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు 10 జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలే పోతాయంటే.. ఏఐ విజయం ఎవరికి కావాలి?

కృత్రిమ మేధ (ఏఐ)పై ప్రజల్లో నమ్మకం తగ్గిపోవడానికి ప్రధాన కారణం ఉద్యోగాలు పోతాయనే భయమేనని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల అన్నారు. ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఆయన.. "ఏఐ వల్ల నాలెడ్జ్ ఆధారిత ఉద్యోగాలన్నీ పోతాయని ఒకవైపు చెబుతారు. మరోవైపు అదే టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నామని గర్వంగా ప్రకటిస్తున్నారు. అలాంటప్పుడు మీ విజయాన్ని ఎవరు కోరుకుంటారు?" అని వ్యాఖ్యానించారు. ఏఐ రంగం గురించి మాట్లాడుతున్న తీరు వల్లే ప్రజల విశ్వాసం దెబ్బతిందని నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఉద్యోగాలు కోల్పోతామనే ఆందోళన ప్రజల్లో బలపడిందని, అందుకే ఏఐపై అనుమానాలు పెరుగుతున్నాయని చెప్పారు. కాలేజీల్లో ఏఐ గురించి మాట్లాడితే వ్యతిరేక స్పందన రావడం కూడా ఈ పరిస్థితికి నిదర్శనమన్నారు. ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే ఏఐ వల్ల సమాజానికి ప్రత్యక్ష ప్రయోజనాలు కనిపించాల్సిన అవసరం ఉందని నాదెళ్ల సూచించారు. ఉదాహరణకు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తే స్థానిక ఉపాధి, పన్ను ఆదాయం, పాఠశాలలు, మౌలిక వసతుల వంటి రంగాలకు ఎలా మేలు జరుగుతుందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.

ఏఐ మనుషుల ఉద్యోగాలను లాక్కోవడానికి కాకుండా, కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి ఉపయోగపడాలని నాదెళ్ల అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఏయే కొత్త ఉద్యోగాలు అవసరమవుతాయో గుర్తించడం, వాటికి తగిన వేతనాలు నిర్ణయించడంలో కూడా ఏఐ కీలక పాత్ర పోషించగలదని ఆయన తెలిపారు.

## పొగాకు సంక్షోభంపై కేంద్రం దృష్టి.. శాశ్వత పరిష్కారానికి సీఎం చంద్రబాబు పట్టు

- మొదటి పేజీ తరువాయి

కార్యదర్శి నితిన్ కుమార్ యాదవ్, డైరెక్టర్ మౌనికా గౌర్ భేటీ అయ్యారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డీబీవీ స్వామి, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు, టొబాకో బోర్డు ప్రతినిధులు పాల్గొన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు రూపొందించిన మూడు కీలక ప్రతిపాదనలపై కేంద్ర బృందం సీఎంతో చర్చించింది. వడ్డీ లేని వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, ప్రోత్సాహకాలు, ధర లోటు భర్తీ వంటి అంశాలు ఈ ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఏ నిర్ణయం తీసుకున్నా రైతుల ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు. ఏటా ఇదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కనుగొనాలని సూచించారు. "తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపెట్టకుండా, స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక వ్యూహాలతో ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. రైతులు, బయ్యర్లు, టొబాకో బోర్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. అందరి సమష్టి బాధ్యతతోనే ఇది సాధ్యం" అని ఆయన అభిప్రాయపడ్డారు. పంటను నిల్వ ఉంచుకుని ధరలు స్థిరపడ్డాక అమ్ముకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. చర్చలను ముందుకు తీసుకెళ్లి, పరిష్కారం కనుగొనాలని కేంద్ర మంత్రి పెమ్మసానికి సూచించారు. సీఎం సూచనల మేరకు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర ప్రభుత్వ అధికారులతో కలిసి పొగాకు బయ్యర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని, బయ్యర్లు కూడా సహకరించాలని కోరారు. తదుపరి చర్చల కోసం సోమవారం మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ భేటీలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని రైతుల కష్టాలను కేంద్ర ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.

## దీక్ష విరమించిన సోనమ్ వాంగ్ చుక్.. విద్యావ్యవస్థలో భారీ ప్రక్షాళన జరగాలని ఆకాంక్ష

- మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరికి ధన్యావాదాలు తెలిపారు. యువత హింసకు దూరంగా ఉం డాలని సూచించారు. ఇదిలా ఉండగా.. కాక్రోచ్ పార్టీ ఆధ్వర్యంలో దాదా పు నెల రోజుల పాటు సాగిన జెన్ జెడ్ ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వం తలొగ్గి వారి డిమాండ్లను నెరవేర్చేందుకు ముందుకు వచ్చింది. ప్రధాన డిమాండ్లలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోపాటు , చనిపో యిన విద్యార్థులకు కోటి రూపాయల పరిహారం, జెన్ జెడ్ ఉద్యమంలో పా ల్గొన్న విద్యార్థులపై దేశవ్యాప్తంగా ఉన్న కేసులు ఎత్తివేసేందుకు అంగీకరిం చింది. కేంద్ర ప్రభుత్వం జెడ్ జెడ్ డిమాండ్లకు అంగీకరించడంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ తో పాటు దేశవ్యాప్తంగా యువత సంబురాలు చేసుకున్నారు. శనివారం సాయంత్రం దేశవ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీ చేపట్టేందుకు పోలీసు అనుమతి తీసుకున్నారు. పలువురు రాజకీయ సిని ప్రముఖులు న్యూఇండియాకు తొలి అడుగు పడిందని అన్నా రు. జెడ జెడ్ తలచుకుంటే ఏదైనా సాధ్యమే అని అన్నారు. కేంద్ర మెడలు వంచి విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుకున్నారని అన్నారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్‌కు సహకరిస్తే ఉపేక్షించం

- మొదటి పేజీ తరువాయి

వెయ్యి ఎకరాల్లో డ్రోన్ల సాయంతో సీడ్ బాల్స్ విసురుతామన్నారు.
అటవీ విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎర్ర చందనం అక్రమ రవాణాను ఏ విధంగా అరికడుతున్నదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని తెలిపారు. కడప జిల్లాలో ద
రూ. 1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై అధికారులతో మాట్లాడారు. ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతోపాటు వారికి సహకరిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పవన్‌కు తెలియజేశారు.

# సంపాదకీయం

**పురుగులు పరుగులు పెట్టించాయ్.**

## బొద్దింకలే భయపెట్టాయ్

పురుగులు పరుగులు పెట్టించాయ్. బొద్దింకలే భయపెట్టాయ్. "హిట్" తో తరిమికొట్టొచ్చని పాలక వర్గాలు భ్రమించాయి. కానీ చిన్న పురుగులే రాజకీయ వృద్ధ జంబూకాలను తలంచేలా చేశాయి. అదీ యువతరం శక్తి. నవతరం శిరమెత్తితే ఎలా ఉంటుందో కాక్రోచ్ జనతా పార్టీ చాటి చెప్పింది. ఇది రాజకీయ పార్టీ కాదు. అత్యున్నత స్థాయిలో ఉన్న ఒక వ్యక్తి చేసిన హేళన వ్యాఖ్యల నుంచి పుట్టుకొచ్చిన ఉద్యమం. ఒక రకంగా యువత జంతర్ మంతర్ లో జనతా గ్యారేజీ ని ఏర్పాటు చేశారు. రాజకీయాల్లో ఉన్న కుళ్లు, అవినీతిని బట్టబయలు చేసేందుకు నడుం కట్టారు. వారికి మతంతో సంబంధం లేదు. కులంతో పనిలేదు. ఒకే ఒక పిలుపు వారిని కదిలించింది. నిజంగా ఇది జెన్ జీ ఉద్యమం. దీనికి ఢిల్లీ పాదుషాలు తలవంచక తప్పలేదు. వారి డిమాండ్లను అంగీకరించక తప్పలేదు. కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ కు తలవంచి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేశారు.

**నాలుగు రోజులనుకుంటే...**

బొద్దింకలే కదా.. నాలుగు రోజులుండి నీరసించి వెళ్లి పోతారనుకున్నారు. నీరుగారి పోతారని అంచనా వేశారు. కానీ నెలనుంచి ఉద్యమం సాగుతుంది. ఢిల్లీలో మొదలయిన బొద్దింకల ఉద్యమం దేశమంతా విస్తరించింది. పిల్లలు పిడుగుల్లా మారారు. వారు పడుతున్న వేదన చూసి యావత్ భారత్ దేశం చలించిపోయింది. అన్ని జనరేషన్ లు వారికి మద్దతు నిచ్చాయి. ఆ ఉద్యమంలో విదేశీ ద్రోహులున్నారు.. బంగ్లాదేశీయులు చొరబడ్డారన్నారు. కానీ ఉన్న చోట నుంచి చలించలేదు. కదలలేదు. రాను రాను ఉద్యమ హోరును చూసి రాజకీయ పార్టీలు కూడా చేతులు కలపాల్సి వచ్చింది. రాజకీయ పార్టీల మద్దతు పెరుగుతూ,ఉద్యమం ప్రపంచం మొత్తం చూస్తోందని అర్థమయ్యాక...అయ్యయ్యో పిల్లల ఉద్యమాన్ని రాజకీయ పార్టీలు హైజాక్ చేస్తున్నాయి,ఇక ఉద్యమం నాశనమే అని దొంగ ఏడుపులు ఏడ్చారు.పిల్ల గాలి,పెద్ద తుఫాను గా మారి అధికార పీఠం బద్దలయ్యే స్థాయికి చేరుకుంటోంది అని తెలిశాక .. అందులో నీట్ విద్యార్థులే వున్నారా? లీకేజి లు అవ్వడం ఇదే మొదటి సారి కాదు కదా అని స్వరం తగ్గించారు..మంత్రితో రాజీనామా చేయించి ఉంటే బావుండేది ఏమో అని స్వరం మార్చుకుంటున్నారు. ఇది ఒక నెలలో వచ్చిన మార్పు. దేశంలోనే కాదు. అన్ని దేశాల్లో ఉన్న భారతీయ యువత కదిలింది. ప్రపంచంలోనే పాలకుల పరువు పోయింది.

**కేవలం ఒకే ఇక పోస్టుతో...**

అభిజిత్ దీప్కే అబ్బాయి అమెరికాలో తన జీవితాన్ని సంతోషంగా గడుపుతున్నాడు. అతను తన చదువును కొనసాగిస్తున్నాడు. తన కెరీర్‌ను నిర్మించుకోవడానికి సిద్ధమవుతున్నాడు. మహారాష్ట్రకు చెందిన ఈ యువకుడు అత్యున్నత న్యాయస్థానంలో ఉన్న వ్యక్తి వ్యాఖ్యలతో తన ఇన్‌స్టాగ్రామ్‌లో కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఒక ప్రొఫైల్‌ను సృష్టించాడు. ఆగ్రహించిన యువకుల బృందం ఒకటి ఈ ప్రొఫైల్‌కు గట్టి మద్దతు తెలిపింది. అతి తక్కువ సమయంలో 22 బిలియన్ల మంది అందులో సభ్యులుగా చేరారు. సోషల్ మీడియా కేంద్రంగా నడిచిన వార్ చివరకు కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించేలా చేసింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాల్సిన మంత్రి దిగేంత వరకూ ఊరుకోలేదు. దటీజ్ యంగర్ జనరేషన్. మీరు జెన్ జీ ఉద్యమానికే తలలు పట్టుకుంటున్నారు. రానున్న కాలంలో జెన్ ఆల్ఫా వచ్చినా అందులో ఆశ్చర్యం లేదు. పాలకులు ఇప్పటికైనా తెలుసుకోవాలి. అది ఎవరైనా.. కాంగ్రెస్ అయినా.. బీజేపీ అయినా.. మరొక ప్రాంతీయ పార్టీ అయినా.. మాటలతో ఎల్ల కాలం మభ్య పెట్టలేరు. గుర్తుంచుకుని పాలన చేస్తే ఎవరికైనా మంచిదన్న సంకేతాలను ఇచ్చారు.

# ఆగస్టు నుంచి 'సంజీవని'.. సద్వినియోగం చేసుకోండి

- మొదటి పేజీ తరువాయి

**సంజీవని.. సమగ్ర ఆరోగ్య వ్యవస్థ**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. విద్య, వైద్యంపైనే ప్రతి కుటుంబం అధికంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించేలా 'సంజీవని'ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ప్రతి పౌరునికి ఒక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, కుటుంబ సభ్యులందరికీ హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు.

కేవలం వ్యాధి వచ్చాక చికిత్స అందించడమే కాకుండా, వ్యాధులు రాకముందే గుర్తించడం (ప్రెడిక్టివ్), నివారణ చర్యలు చేపట్టడం (ప్రివెంటివ్), అవసరమైనప్పుడు నాణ్యమైన వైద్యం అందించడం (క్యూరేటివ్) అనే త్రిముఖ వ్యూహంతో సంజీవని పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 80 లక్షల మంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకే ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని అన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు సంరక్షణ, 108, 104 సేవలు, ఈ-ఔషధి వంటి అన్ని వ్యవస్థలను ఒకే డిజిటల్ గొడుగు కిందికి తీసుకొస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్ వంటి సేవలను కూడా ఇందులో భాగం చేస్తామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట**

ప్రజారోగ్యంతో పాటు సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల్లో సృష్టించిన గందరగోళాన్ని సరిదిద్దేందుకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో రీసర్వే చేపడుతున్నామని, వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి, రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు.. సాగునీటిపై హామీ**

గత ఐదేళ్లలో గొడ్డలి పార్టీ నేతలు ఒక్క ఎకరాకు అదనంగా నీరు ఇవ్వలేదని, ఒక్క పరిశ్రమ తేలేదని చంద్రబాబు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు చేయని వారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వేదవతి ప్రాజెక్టును రూ.1,768 కోట్లతో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు.

**ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్‌ను**

సభ అనంతరం అదే వేదికపై నుంచి ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాను గత పాలకుల్లా పరదాలు కట్టుకుని, చెట్లు నరికించి సభలు పెట్టడం లేదని, ప్రజల మధ్యకు నేరుగా వస్తున్నానని అన్నారు. సీఎం అంటే సచివాలయంలో కూర్చునే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదని, ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్ అని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును సీఎం అందజేశారు.

# గోవింద నామస్మరణతో మారు మ్రోగిన సంజీవని కొండ.







- వైభవంగా శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి గిరిప్రదక్షిణ.
- జెండా ఊపి గిరి ప్రదక్షణను ప్రారంభించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల.
- వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు.

**పరవాడ (పబ్లిక్ వ్యూ) జూలై 25:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ బోనంగి సంజీవని కొండపై వెలసిన శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి ప్రాంగణం శనివారం గోవింద నామస్మరణతో మారు మ్రోగింది. గత ఏడాది నుండి ఆనవాయిగా ప్రారంభమైన గిరి ప్రదర్శనకు ఈ సంవత్సరం కూడా వేలాది మంది భక్తులు రెట్టింపు సంఖ్యలో రావడంతో ఆలయం చుట్టూ ఉండే రహదారులు కిక్కిరి సాయి. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని గిరి ప్రదక్షణను జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే, మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధ రావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా, మోటూరు సన్యాసినాయుడు, దుల్ల రామానాయుడు, కన్నూరు వెంకటరమణ, వెన్నెల నరసింహారావు తదితర నాయకులు స్వామివారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కాగా స్వామి వారు వెలిసిన సంజీవిని గిరి చుట్టూ సుమారు 6 కిలోమీటర్ల గిరి ప్రదక్షణలో ఉత్సవ విగ్రహాలు ముందుకు కదులుతుండగా అశేష భక్తజన సందోహం గోవిందా గోవిందా అంటూ నినాదాలు చేస్తూ భక్తి పారవసంతో మునిగిపోయారు. కాలినడకన పాద రక్షకులు





వేసుకోకుండా భక్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. దారి పొడువున భక్తులకు దాతలు తాగునీరు, మజ్జిగ, శీతల పానీయాలను అందజేశారు. గిరి ప్రదక్షణ అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక శాశ్వత కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.గిరి ప్రదక్షణకు ఎలాంటి అంతరాయం కలగకుండా పరవాడ సీఐ లంకా భాస్కరరావు భారీ బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్కును నియంత్రించి భక్తుల గిరిప్రదక్షిణకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నారు.గిరి ప్రదక్షణకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు, సహకరించిన పోలీసు శాఖకు, ప్రజా ప్రతినిధులకు, ఎమ్మెల్యే పంచకర్లకు ఆలయ కమిటీ చైర్మన్ బుగుడి రామ గోవిందరావు, తాజా మాజీ సర్పంచ్ బొద్దపు శ్రీను వాసు కాసులు, కమిటీ సభ్యులు, ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.










## పరవాడ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం కి నోటీసు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ శేష సాయి శైలజ.





From
The MANDAL EDUCATIONAL OFFICER,
MP, PARAWADA
**ANAKAPALLI DISTRICT, ANDHRA PRADESH**

TO
The Headmistress & Staff,
Z.P.G.H.S, Parawada,
Anakapalli Dist.

**MEMORANDUM / SHOW CAUSE NOTICE**

**Rc. No.Spl / MEO PVD / 2026** **Date:** 25.07.2026

**Sub:** School Education – ZPGHS (Girls), Paravada – Mega Parents' Meeting conducted on 24.07.2026 – Public dissatisfaction regarding lack of basic amenities, Midday Meal issues, and non-conduction of outdoor meeting – Written Explanation called for – Reg.

**Ref:**
1. Press report published in *Public View Daily* newspaper dated 25.07.2026.
2. Reports received regarding public/parental dissatisfaction during the Mega Parents' Meeting.

**NOTICE**

It has come to the notice of the undersigned through local news reports and complaints from parents that the **Mega Parents–Teacher Meeting** organized at ZP High School (Girls), Paravada on **24.07.2026** was not conducted in accordance with the prescribed department guidelines, causing severe inconvenience to visiting parents and bringing disrepute to the department.

**The following lapses have been reported:**

1. **Failure to Provide Necessary Arrangements:** Despite explicit directives to organize a central outdoor meeting with proper shade, tent, and seating, no such arrangements (tents/chairs) were made. The meeting was restricted to classrooms, forcing many parents to stand or face overcrowding.
2. **Deficiencies in Drinking Water & Basic Amenities:** Parents reported a severe lack of safe drinking water facilities during the meeting, causing distress in the hot weather.
3. **Lapses in Sanitation & Maintenance:** Serious complaints were raised regarding unhygienic toilet conditions, foul odor, and poor sanitation on the school premises.
4. **Dissatisfaction over Midday Meals (MDM):** Parents expressed strong resentment regarding the quality and hygiene of the Midday Meals served to students, forcing parents to send lunch boxes from home.

### **ACTION REQUIRED**

Therefore, the **Headmaster / Headmistress, ZPGHS (Girls), Paravada** is hereby directed to submit a detailed **written explanation** addressing each of the above points within **24 hours** of receiving this notice.

Failure to submit a satisfactory response within the stipulated time will result in further administrative action as per rules.

Received copy
S Nagalakshmi
25/7/26

Mandal Educational Officer,
PARAWADA MANDAL
Anakapalli District

**Copy submitted to:**
1. The Deputy Educational Officer, Yelamanchili Division
2. The District School Educational Officer, Anakapalli
3. The Regional Joint Director of School Education, Visakhapatnam for favor of information.

Mandal Educational Officer
Paravada Mandal
Anakapalli District (A.P.)

**పరవాడ(పబ్లిక్ వ్యూ): జూలై 25:** అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మెగా పేరెంట్స్ సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించారని, సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని, కనీసం తాగునీటి వసతి కూడా కల్పించలేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సరిగ్గా నిర్వహించడం లేదని, తగినంత తాగు నీరు కూడా అందుబాటులో ఉంచడం లేదని, మొరుగుదొడ్లు నీళ్లు లేక కొంపకొడుతున్నాయని ఇలా అనేక సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు మెగా పేరెంట్స్ సమావేశంలో పాఠశాల సిబ్బందిని నిలదీశారు. విద్యార్థుల తల్లిదండ్రులు లేవనెత్తన సమస్యలపై వివిధ దినపత్రికల్లో కథనాలు రావడంతో జిల్లా విద్యాశాఖ చర్యలకు ఉపక్రమించింది. శనివారం మండల విద్యాశాఖ అధికారిని శేష సాయి శైలజ పాఠశాలలో పర్యటించారు. హెచ్ఎం కు పాఠశాల సిబ్బందికి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నోటీసు జారీ చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు లేపనెత్తిన సమస్యలపై వివరణ కోరారు. మెగా పేరెంట్స్ సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై తమ దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని ప్రశ్నించారు. పాఠశాలలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు.ు

## నీట్ విద్యార్థులపై లాటి ఛార్జ్ దౌర్జన్యం.

కాంగ్రెస్ నాయకులు కొవ్వొత్తుల తో నిరసన...




**చోడవరం (పబ్లిక్ వ్యూ )జూలై 25:**ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నీట్ విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ దౌర్జన్యం అని అలాగే నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్ వ్యవహారం ప్రభుత్వం తక్షణ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ చోడవరం అంబేద్కర్ విగ్రహం వద్ద కామిరెడ్డి పాత్రునాయుడు అధ్యక్షతన కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో చోడవరం కాంగ్రెస్ కార్యకర్తలు మద్దు, సాయి, గణేష్,కడలి జగదీష్, గూనూరు వెంకటరావు,దూది లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# చోడవరం మినర్వా పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ













**చోడవరం (పబ్లిక్ వ్యూ )జూలై 25:**చోడవరం మినర్వా పాఠశాలలో విద్యార్థి నాయకత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇన్వెస్టిచర్ సెరిమనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చోడవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పల రాజు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారికి బ్యాడ్జీలు అలంకరించి, నాయకత్వ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా సి.ఐ. అప్పల రాజు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలోనే కాకుండా విలువలు, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణ శిల్పులని పేర్కొన్నారు.

పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మినర్వా విద్యాసంస్థల వ్యవస్థాపకులు డి.వి.ఎస్. రాజు (రమేష్) , డైరెక్టర్ అవినాష్ , రత్న ఫంక్షన్ హాల్ అధినేత రాజా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

ఏ సి ఓ సాయి దుర్గ , లైజన్ ఆఫీసర్లు శ్రీ ప్రమోద్ వర్మ , గోవింద్ , అలాగే పీ.ఈ.టీ. గోవింద్ పర్యవేక్షణలో విద్యార్థుల ఆకట్టుకునే పరేడ్ నిర్వహించబడింది.

తల్లిదండ్రుల తరఫున దొడ్డి అరుణకుమారి మాట్లాడుతూ, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న మినర్వా యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని అభినందించారు.

చివరగా శరగడం సముద్రిక వందన సమర్పణ చేయగా, కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రమాద రహిత రవాణా భద్రతా వారోత్సవాలు ప్రారంభం



**రాజమహేంద్రవరం, (పబ్లిక్ వ్యూ) జూలై25::**ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రమాద రహిత రవాణా లక్ష్యంగా ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రతా వారోత్సవాలు--2026 శనివారం స్థానిక డిపోలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 25 నుంచి 31 వరకు నిర్వహించనున్న వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం స్థానిక డిపో గ్యారేజీలో శనివారం డిపో మేనేజర్ కె. మాధవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సబ్-ఇన్స్పెక్టర్ డి. రామ్‌కుమార్ మాట్లాడుతూ, రహదారి భద్రతపై అవగాహన పెంచేందుకు భద్రతా వారోత్సవాలు ఉపయోగకరమని, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునన్నారు.

ముఖ్య అతిథి డీపీటీఓ వై.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రమాద రహిత డ్రైవింగ్‌లో ఏపీఎస్ఆర్టీసీ డ్రైవరులు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. "సున్నా ప్రమాదాలే లక్ష్యం" అనే సంకల్పంతో ప్రతి డ్రైవర్ బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.డిపో మేనేజర్ కె. మాధవ్ మాట్లాడుతూ, భద్రతా ప్రమాణాలను ప్రతి ఉద్యోగి విధిగా పాటించా లని, ప్రయాణికుల భద్రతే సంస్థకు ప్రాధాన్యమని తెలిపారు. తరువాత ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఎం. అజయ్‌బాబు, ఏఎంఎఫ్ మూర్తి, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు, కండక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది, యూనియన్, అసోసియేషన్ నాయకులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ నిరాహార దీక్ష



**రాజమహేంద్రవరం (పబ్లిక్ వ్యూ) జూలై25::** ఎఐసిసి ఆదేశాల మేరకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి సూచనలతో ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థుల పోరాటానికి మద్ధతుగా నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. స్థానిక గోకవరం బస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద శిబిరం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అమర్ జహా బేగం, కాంగ్రెస్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, రాజమండ్రి పార్లమెంట్ కో ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ నిడదవోలు కో ఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, మద్ధతుగా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అల్లు బాబీ మాట్లాడారు. విద్యార్థుల పరీక్షలను కూడా సమర్ధవంతంగా నిర్వహించలేని దుస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రధాని మోదీ పాలనలో 152 సార్లు ఎన్‌టిఎ ఆధ్వర్యంలో జరిగిన ప్రశ్నా పత్రాలు లీకయ్యాయని, దాంతో లక్షలాది మంది విద్యార్థుల భవితవ్యం రోడ్డున పడిందని అందోళన వ్యక్తం చేసారు. విద్యార్థులకు మద్ధతుగా ఢిల్లీలో ఆందోళన చేపట్టిన లోక్‌సభా పక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీని కూడా పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేసారని మండిపడ్డారు. విద్యార్థుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తుందన్నారు. కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు ఎన్‌టిఎను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేలా కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ పనితీరు ఉందని మండిపడ్డారు. అల్లు బాబీ మాట్లాడుతూ, కేంద్ర పాలకుల తీరు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోతా శారద, తాడి సూరిబాబు, తాడాల కొండరాజు, యేసు, సాకా పుల్లారావు, డాక్టర్ యాళ్ల వీరభద్రరావు, శ్రీనివాస్ వడియార్, సింధియారాణి, ఆలీ, కిశోర్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్య పంటలతో ఆరోగ్యం, ఆర్ధిక పరిపుష్టి

### రైతు శిక్షణా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు.


### జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, డా.చల్లా

**గోకవరం (పబ్లిక్ వ్యూ) జూలై25:**-ప్రస్తుత ఎల్ నీనో పరిస్థితుల దృష్ట్యా సార్వాలో వరి పంట బదులు రైతులు చిరుధాన్యపు పంటనుసాగు చేస్తే, నాణ్యమైన, పోషక విలువలున్న చిరుధాన్యంలను ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా, విలువ ఆధారిత ఉత్పత్తులు మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా పరిపుష్టి కలుగుతుందని. తూర్పు గోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, డా.చల్లా వెంకట నరసింహరావు రైతులకు సూచించారు.శనివారం గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా చిరుధాన్యాల పంటల మేళా అనే అంశం పై జరిగిన రైతు శిక్షణా కార్యక్రమంనకు ఆయన అధ్యక్షత వహించగా, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్,నీటి సంఘం అధ్యక్షులు మండిగ బాలాజీ, ప్రధాన శాస్త్రవేత్త డా.మానుకొండ శ్రీనివాస్, రాజమండ్రి రూరల్ ఎ డి ఎ శశిబిందు, జిల్లా వనరుల కేంద్రం ఎ డి ఎ ఎస్. జయరామలక్ష్మి, గోకవరం వ్యవసాయ అధికారిణి రాజరాజేశ్వరి, ఉద్యాన శాఖ అధికారిణి రిని, విఎఎ లు, అభ్యుదయ రైతులు అప్పలస్వామి పాల్గొన్నా ఈ ఎరువాక కర్యక్రమంలో డా.నరసింహరావు మాట్లాడుతూ,వరి కి బదులు రాగి,కొర్ర వంటి చిరుధాన్యాలు వేసుకొంటే, లాభదాయకంగా ఉంటుందనీ, పెట్టుబడి వ్యయము తక్కువనీ, చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పోషక విలువలున్న చిరు ధాన్యపు పంటను ఉత్పత్తి చేసు కోవచ్చున్నారు. ఒక ఎకరా వరికి కావలసిన నీటితో ఐదు ఎకరాల చోడి పంట సాగు చేయవచ్చుని తెలిపారు.ప్రధాన శాస్త్రవేత్త డా. మానుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ తడులతో, ఎరువులతో ఆరోగ్యమైన పంటను తీసుకోవచ్చున్నారు. తొలిదశలో కలుపునివారణ, సమతుల్యమైన ఎరువులను వాడుతూ, కేవలం 2, 3 తడులతో పంటను తీసుకోవచ్చున్నారు.కేవలం 70 - 85 రోజుల్లో వేసవి పంటగా పండిస్తే,ఎకరకు నికరాదాయం రు.20,000/- వరకూ పొందవచ్చున్నారు. జిల్లా వనరుల కేంద్రం ఎ డి ఎ జయరామలక్ష్మి మాట్లాడుతూ,తూర్పుగోదావరి జిల్లాలో రాగి, కొర్రవంటి పంటల పట్ల రైతుల్లో అవగాహన కల్పించి, ప్రోత్సహిస్తున్నామన్నారు. నెమ్మదిగా కొంత విస్తీర్ణం చిరుధాన్యాల సాగుకు ఈ సంవత్సరం కేటాయిస్తామన్నారు.డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు హాజరు అయ్యి ప్రకృతి సాగు మీద సూచనలు ఇచ్చారు తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు చేపట్టిన శిక్షణ కార్యక్రమం పట్ల రైతులు హర్షం వెలిబుచ్చారు.

డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు హాజరు అయ్యి ప్రకృతి సాగు మీద సూచనలు ఇచ్చారు

# వైద్యుడు వద్దన్నాడు.. శ్రీనివాసు(ని)డే రమ్మన్నాడు.







- భక్తికి నిలువెత్తు నిదర్శనం శ్రీవారి భక్తుడు శ్రీనివాస రావు.
- 491 సార్లు కాలినడకన తిరుమల శ్రీవారి దర్శనం.
- ?ఆసియా,లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు.

**శ్రీకాకుళం(పబ్లిక్ వ్యూ) జూలై25:**
ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీనివాసునిపై ఆయనకు అపారమైన భక్తి. ఎన్నో ఏళ్లుగా శ్రీవారి సేవలో తరిస్తున్నారు."సర్వేజనా సుఖినోభవంతు" అనే సంకల్పంతో శ్రీవారి సేవలో ఆధ్యాత్మిక విలువలను ప్రజల్లో పెంపొందిస్తున్నారు. ఆయనే శ్రీకాకుళం పట్టణానికి చెందిన "మహంతి శ్రీనివాసరావు." వృత్తిరీత్యా ఆయుర్వేద వైద్యం నిర్వహిస్తున్నారు. ఈయన 491 సార్లు కాలినడన తిరుమల మెట్లు ఎక్కుతూ నడవడం ద్వారా "ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్" మరియు "లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్"లో చోటు సంపాదించి ఎవరికీ సాధ్యం కానీ అరుదైన రికార్డు సృష్టించారు.

?శ్రీవారి మెట్టు పూజోత్సవం: మహంతి శ్రీనివాసరావు దక్షిణ భారతదేశ గోవింద పాదయాత్ర వాట్సాప్ బృందం ఏర్పాటు చేసి కొన్ని వేల మందిని తనతో పాటు ఈ నడక యాత్రలో భాగస్వామ్యం చేస్తున్నారు. జులై25 శనివారం "తొలి ఏకాదశి"సందర్భంగా 3000 మందితో శ్రీవారి మెట్టు- మెట్టు పూజోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.ప్రతి మెట్టుకు



పసుపు,కుంకుమ పెట్టుకుంటూ పాదయాత్రతో తిరుమల చేరుకుంటారు. 2025లో ఫిబ్రవరి 13వ తేదీన భయంకరమైన గుండెజబ్బుతో ఈయనకు ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగి "వైద్యులు వద్దన్న శ్రీనివాసుడే రమ్మన్నాడు" అని ఈ వయసులో కూడా కాలి నడకన యాత్ర ప్రారంభించారు.

1997లో మొదటిసారి కాలినడకనయాత్ర: శ్రీనివాసరావు మొట్టమొదటిసారి 1997 లో తిరుమల యాత్ర కాలినడకన ప్రారంభించారు.1997 నుండి 2004 మధ్య సంవత్సరానికి ఒక్కసారి చొప్పున ప్రారంభించిన ఈ యాత్ర 2009 వరకు 28 సార్లు మాత్రమే తిరుమల క్షేత్రానికి చేరుకున్నారు. 2010 నుండి 2014 మధ్య 21 సార్లు,2015లో 20 సార్లు,2016లో 15 సార్లు, 2017 లో 50 ఏళ్ల వయసులో 50 సార్లు, 2018లో 71 సార్లు, 2019లో 50 సార్లు, 2020లో రెండుసార్లు, 2021లో 52 సార్లు, 2022లో 55 సార్లు, 2023లో 50 సార్లు,2024 లో 68 సార్లు కాలినడకన దర్శనం చేసుకున్నారు. 2025లో 4సార్లు నడక యాత్ర కొనసాగించి తరువాత హార్ట్ సర్జరీ జరిగినా శ్రీనివాసుడు మీద ఉన్న భక్తితో మళ్లీ తన నడక యాత్రను 59 ఏళ్ల వయసులో 2026 లో కొనసాగించి నేటితో 492వ యాత్ర పూర్తి చేసుకోబోతున్నారు. ఆయనకు ఆ గోవిందుడు సంపూర్ణ ఆరోగ్య అష్టైశ్వర్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

# పాండురంగస్వామి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకారం







**ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి అనిత**

**నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) , జులై 25** పాయకరావుపేటలోని ప్రసిద్ధ శ్రీ పాండురంగస్వామి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై ట్రస్టు బోర్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట లక్ష్మి థియేటర్ నుంచి శ్రీ పాండురంగస్వామి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో హోంమంత్రి అనితతో పాటు పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, తో పాటు నాలుగు మండలాల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మార్గమధ్యలో పట్టణ ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించగా, మహిళలు హారతులతో స్వాగతం తెలిపారు. అనంతరం హోంమంత్రి అనిత శ్రీ పాండురంగస్వామి వారిని దర్శించుకుని అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం అందించారు.

తదుపరి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని హోంమంత్రి నిర్వహించారు. మజ్జూరి నారాయణరావు ట్రస్టు బోర్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయగా, మరో 11 మంది సభ్యులు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ,పాండురంగస్వామి ఆశీస్సులు నూతన పాలక మండలిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంలో సమర్థులకు బాధ్యతలు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల అనంతరం అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, మెయిన్ రోడ్డును కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు చేరుతున్నాయని, పాయకరావుపేటలో నిర్వహించే జలహారతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ స్థాయిలో అత్యాధునికంగా నిర్మించబడిందని, ఆ విమానాశ్రయాన్ని త్వరలో ప్రధానమంత్రి ప్రారంభించనున్నారని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇతర ప్రాంతాల నుంచి వలసలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఒకవైపు పరిశ్రమలు, మరోవైపు దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు ఉండటంతో ఈ ప్రాంతానికి మరింత అభివృద్ధి అవకాశాలు ఉన్నాయని హోంమంత్రి అనిత తెలిపారు.







# తాగునీటికి, సాగునీటి కి కొరత రాకుండా చర్యలు

✹ ఇరిగేషన్ ఇంజనీర్- ఇన్-చీఫ్ కంచరాన నరసింహ మూర్తి వెల్లడి



**రాజమహేంద్రవరం , పబ్లిక్ వ్యూ: జూలై 25** :రాష్ట్రంలో తక్కువ వర్షపాతం, గోదావరి నదిలో గణనీయంగా తగ్గిన ప్రవాహాల నేపథ్యంలో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇస్తూనే, రైతులకు సాగునీటి కొరత రాకుండా ప్రభుత్వం ప్రత్యా మ్నాయ చర్యలు చేపడుతోందని జలవనరుల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ కె. నరసింహమూర్తి తెలిపారు. శనివారం ధవళేశ్వరం ఇరిగేషన్ కార్యాలయంలో గోదావరి నదీ ప్రవాహ పరిస్థితులు, సాగునీటి సరఫరా, తాగునీటి లభ్యతపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఎగువ రాష్ట్రాల్లో పరిస్థితి ప్రతికూలంగా ఉందని చెప్పారు. మహారాష్ట్ర, తెలంగాణలోని బలిమెల, జలాపుట్ రిజర్వా యర్లల్లోను డెడ్ స్టోరేజ్ ఉండటంతో గోదావరిలో దిగువకు ప్రవాహం తగ్గిందని వివరించారు. ప్రవాహాల కొరతను అధిగమించేం దుకు ఒడిశా ప్రభుత్వంతో సమన్వ యం చేసి, సీలేరు పవర్ జనరేషన్ ద్వారా రోజుకు 4,000 క్యూసెక్కులు, బైపాస్ కాలువ ద్వారా మరో 3,000 క్యూసెక్కుల నీటిని గోదావరి డెల్టాకు తరలిస్తున్నట్లు తెలిపారు. పోలవరం రిజర్వాయర్ నీటిని కూడా వినియోగిస్తూ లోటును భర్తీ చేస్తున్నామని చెప్పారు.

ప్రస్తుతం గోదావరి డెల్టాకు రోజుకు 14,700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈస్టర్న్ డెల్టాకు 4,900 క్యూసెక్కులు, సెంట్రల్ డెల్టాకు 2,800 క్యూసెక్కులు, వెస్టర్న్ డెల్టాకు 7,000 క్యూసెక్కులు విడుదల చేస్తున్నామని చెప్పారు. డెల్టాలోని మెరక ప్రాంతాల రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. చివరి భూములకు కూడా సాగు నీరు సక్రమంగా అందుతుందన్నారు.

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పుష్కర, ఏలేరు కాలువలకు నీటిని అందిస్తున్నామన్నారు .కాకినాడ, తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాల్లో సుమారు 55 లక్షల మంది ప్రజలకు జూన్--2027 వరకు తాగునీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఏలేరు, పుష్కర ఆయకట్టు ప్రాంతాల్లో ఆరుతడి పంటలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో గోదావరి పరివాహక ప్రాంతంలో తీవ్ర నీటి కొరత ఏర్పడిందని, శబరి, శీలేరు నదుల నుంచి నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ గోదావరి డెల్టా రైతులకు సాగునీటిని అందిస్తున్నామని చెప్పారు. శీలేరు జలాలను ఖరీఫ్ అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. డెల్టా చివరి ప్రాంతాల వరకు నీరు చేరేందుకు నీటి వినియోగసంఘాలు, ఇంజనీర్లు, రైతులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ చినబాబు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు గోపాలరావు, జి. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల్లో నిర్మాణాత్మక రక్షణ వ్యవస్థలే కీలకం






✹ పొగ వల్లే అత్యధిక ప్రాణనష్టం
✹ ఏపీ విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డీజీ పి.వి. రమణ

**రాజమహేంద్రవరం, పబ్లిక్ వ్యూ: జూలై 25** ఆసుపత్రుల్లో సంభవించే అగ్నిప్రమాదాలలో మంటల కంటే పొగ వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతారని, ప్రతి వైద్య సంస్థలో నిర్మాణాత్మక అగ్ని భద్రత, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, సమర్థవంతమైన తరలింపు వ్యవస్థలు తప్పనిసరిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పి.వి. రమణ అన్నారు.

రాజానగరం మండలం లోని జీఎస్ఎల్ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో రోగులు, వైద్య సిబ్బందిని సురక్షితంగా తరలించే విధానాలపై అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అంతకు ముందు కార్లు , బస్సుల్లో సంభవించే అగ్నిప్రమాదాలపై ఫైర్ మాక్ డ్రిల్స్ కార్యక్రమానికి ఆయన హాజరై అధికారులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జెనరల్ పి వి రమణ మాట్లాడుతూ,

ప్రమాదం సంభవించిన సమయంలో భయాందోళనలతో ప్రజలంతా ఒకే ద్వారం వైపు పరుగులు తీయడం వల్ల తీవ్ర తొక్కిసలాట ఏర్పడుతుందన్నారు. అదే సమయంలో పొగ వేగంగా వ్యాపించి శ్వాస తీసుకోవడం కష్టమవు తుందని వివరించారు. అనేక అగ్నిప్రమాదాల్లో బాధితులు మంటల వల్ల కాకుండా పొగను పీల్చడం వల్ల అపస్మారక స్థితికి చేరుకొని ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నమోదయ్యాయని చెప్పారు. ఏదైనా భవనంలో ప్రమాదం సంభవించిన పుడు వెంటనే అక్కడ ఉన్న వారందరినీ నాలుగు నిమిషాల్లోపు సురక్షిత ప్రాంతానికి తరలించే సామర్థ్యం ప్రతి సంస్థలో ఉండాలని ఆయన సూచించారు. అత్యవసర ద్వారాలు, పొగ వ్యాప్తిని అడ్డుకునే నిర్మాణాలు, ఫైర్ డోర్లు, భద్రతా కిటికీలు, అగ్ని నిరోధక గోడలు వంటి పాసివ్ ఫైర్ ప్రొటెక్షన్ వ్యవస్థలు కీలకమని తెలిపారు. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు ప్రజలు అధిక సంఖ్యలో ఉండే భవనాల్లో అగ్ని భద్రతా ప్రమాణాలను రాజీపడ కుండా అమలు చేయాలని కోరారు. నిర్మాణ దశలోనే అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించడం పెద్ద ఎత్తున ప్రాణనష్టాన్ని నివారించ వచ్చునన్నారు. కార్లు, బస్సుల్లో సంభవించే అగ్నిప్రమాదాలపై నిర్వహించిన ప్రత్యక్ష మాక్ డ్రిల్స్ ద్వారా ప్రయాణికులు ఎలా స్పందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలా బయటపడాలి అనే అంశాలను అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శించారు. ఆసుపత్రుల్లో రోగులను, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, వార్డుల్లో ఉన్న వారిని ఎలా తరలించాలనే అంశాలపై కూడా ప్రదర్శనలు నిర్వహించారు.

అగ్నిప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా శిక్షణలో నేర్చుకున్న విధానాలను అనుసరిస్తే ప్రాణనష్టం గణనీయంగా తగ్గించవచ్చని డీజీ పి.వి. రమణ తెలిపారు. ప్రతి ఆసుపత్రి, సంస్థ ఫైర్ డ్రిల్స్ నిర్వహిస్తూ సిబ్బందికి నిరంతర శిక్షణ ఇవ్వడం అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, జీఎస్ఎల్ యాజమాన్యం, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు, అధ్యాపకులు అధికారులు పాల్గొన్నారు.

## ఆశా, అంగన్ వాడి వర్కర్ల ఆధ్వర్యంలో లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం



**రాజమహేంద్రవరం, పబ్లిక్ వ్యూ: జూలై 25** సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీ మేరకు 'తల్లికి వందనం' కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని రూరల్ శాసన సభ్యులుగోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. తల్లికి వందనం పథకాన్ని అంగన్వాడి, ఆశా వర్కర్లకు వర్తింప చేసినందుకు కృతజ్ఞతగా రూరల్ నియోజకవర్గ అంగన్వాడి, ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి కోటిపల్లి బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం పాలాభిషేకం నిర్వహించారు. శాసన సభ్యులు గోరంట్ల ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ, ఈ ఏడాది 67లక్షల మంది విద్యార్థులకు అమలు చేసిందని తెలిపారు. కరెంట్ బిల్లుల వలన ఈ పథకం నష్టపోయిన వారికి న్యాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించి దన్నారు. మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో మార్పులు జరుగుతున్నాయని గోరంట్ల చెప్పారు. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, జగన్ పాదయాత్ర చేస్తానంటే జనం నమ్మరన్నారు.

అనంతరం రెండవ పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలనే పోస్టర్ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, పందూరి అప్పారావు, , మద్దా మణి, కర్రీ అప్పల స్వామి, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, అన్నందేవుల చంటి, చెల్లుబోయిన శ్రీనివాస్, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, నున్న కృష్ణ, ఉండవల్లి బంగారు రాజు, , నిమ్మలపూడి రామకృష్ణ, నిమ్మలపూడి గోవిందు, వడ్డీ వరప్రసాద్, బూర దుర్గారావు, కొప్పిశెట్టి చిన్ని, కక్కల రమేష్, చిట్టి బోయిన శ్రీనివాస్, అర్జీల రాంబాబు, తాడేపల్లి నాగరాజు, పిల్ల తనుజ, పత్తి మంగ, దండమూడి ప్రమీల, బండి నాగమణి, ఆశ అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## 39 వ డివిజన్‌లో రూ.24 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**రాజమహేంద్రవరం ,పబ్లిక్ వ్యూ: జూలై 25** స్థానిక 39వ డివిజన్ లింగంపేట 2, 3వ వీధుల్లో రూ.24 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ డివిజన్ ఇంచార్జ్ యాళ్ల ప్రదీప్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . , కుంగిపోయిన కల్వర్టులను పునర్నిర్మించి ఐదు కల్వర్టులను ఎత్తు పెంచేలా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరి స్తామని చెప్పారు. 39వ డివిజన్‌లో ఇప్పటికే రూ.2.53 కోట్ల అభివృద్ధి పనులు పూర్తయ్యా యని, ఇటీవల రూ.52 లక్షల పనులు ప్రారంభించామని, మొత్తంగా రూ.3 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అదనంగా రూ.1.81 కోట్ల పనులు టెండర్ దశలో ఉండగా, పుష్కరాల నిధులతో రూ.4.5 కోట్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## చిన్న వెంకన్న సన్నిధిలో గడ్డ మణుగు



**జీలుగుమిల్లి పబ్లిక్ వ్యూ: జూలై 25** ; తొలి ఏకాదశి శనివారం రోజున వేలాది మంది భక్తులతో కలిసి ద్వారకాతిరుమల చిన్న వెంకన్నను దర్శించుకోవడం జీవితంలో మరుపురాని ఆధ్యాత్మిక అనుభూతిగా నిలిచిందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, మాజీ జడ్పిటిసి, ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు గడ్డ మణుగు రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని అన్నారు .ఏకాదశి పర్వదిన సందర్భంగా సుమారు 40 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి దంపతులు, గడ్డమణుగు దంపతులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం తగదు



**జీలుగుమిల్లి పబ్లిక్ వ్యూ: జూలై 25:** అనారోగ్య మరణాన్ని వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకున్నట్లు వైసిపి పార్టీ చిత్రకరించడం తగదని కూటమి నాయకులు ఖండించారు. శనివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతు పాల వెంకటేశ్వరరావు(65) గుండె సంబంధిత శాస్త్ర చికిత్స సమయంలో మృతి చెందగా ఆ మరణాన్ని వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకున్నట్లు వైసిపి ప్రచారం అవాస్తవామని అన్నారు. రైతు గతంలో రెండు స్టెంట్లు వేయించుకున్నారని మూడు స్టంట్ వేసే ప్రక్రియలో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు .ఇటువంటి సహజ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఆత్మహత్యగా ప్రచారం చేయడం సవ రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండారు అనిల్, పద్దం వెంకటకృష్ణ ,రాయి సుబ్బారావు ,దేవుడు శ్రీను, కుంజా రమేష్, మద్దాల రమేష్, 9 ఏళ్ల దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.ు


## మిషన్ శక్తిశాట్‌కు ఎంపికైన విద్యార్థిని జెస్సీని అభినందించిన మంత్రి దుర్గేష్



**రాజమహేంద్రవరం, పబ్లిక్ వ్యూ: జూలై 25:**అంతరిక్ష విజ్ఞాన రంగంలో బాలికలను ప్రోత్సహించేం దుకు భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "శక్తిశాట్ మిషన్" కు తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని కందుల జెస్సీ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం రాజమహేంద్ర వరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి దుర్గేష్‌ను విద్యార్థిని కందుల జెస్సీ, ఆమె తల్లిదండ్రులు కలిశారు. ఈ సందర్భంగా జెస్సీని మంత్రి దుర్గేష్ శాలువాతో ఘనంగా సత్కరించిఅభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే మొట్టమొదటి గ్లోబల్ ఆల్ గర్ల్స్ లూనార్ క్యూబ్ శాట్ మిషన్ అయిన "మిషన్ శక్తిశాట్" కు దేశం మొత్తం మీద 21 మంది విద్యార్థినులు ఎంపికవ్వగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి జెస్సీ ఒక్కరే ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ అంతరిక్ష పరిశోధనల వైపు అడుగులు వేస్తున్న జెస్సీ ప్రయాణం ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శనీయ మన్నారు. శాటిలైట్ రూపకల్పనలో అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలతో కలిసి పనిచేసే గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఆకాంక్షించారు. ఈ శిక్షణ, పర్యటన నిమిత్తం జెస్సీకి అవసరమైన స్మార్ట్‌ఫోన్‌తో పాటు, విమాన ప్రయాణ టికెట్లను, వసతి ఉచితంగా ఏర్పాటు చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అంతరిక్ష యాత్ర దిశగా జెస్సీ అడుగులు అపూర్వ విజయాలకు నాంది కావాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం, పబ్లిక్ వ్యూ: జూలై 25:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శనివారం సందర్భంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవను వైభవంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆసీనులుగా చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణ, భక్తుల గోవింద నామస్మరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువెళ్లి ప్రదక్షిణ నిర్వహించారు. ఈ దృశ్యాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో సేవలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సహాయ కార్యనిర్వహణాధికారి (ఏఈఓ) భాస్కరరావు, సీసీ గణపతి, ట్రస్ట్ బోర్డు సభ్యులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ విజిలెన్స్ కమిటీ సభ్యులు బలరామమూర్తిని సత్కరించిన ఎమ్మెల్యే గిడ్డి




**అంబాజీపేట, పబ్లిక్ వ్యూ: జూలై 25::**కోకో ఫెడ్ చైర్మన్, సీనియర్ కన్స్యూమర్ యాక్టివిస్టు అరిగెల బలరామమూర్తి కి స్టేట్ విజిలెన్స్ కమిటీ సభ్యులు గా నియమితులైన సందర్భంగా పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, సివిల్ సప్లయ డైరెక్టర్ మోకా ఆనంద సాగర్ లు అభినందనలు తెలిపారు, సమాజ సేవకుని గా నాలుగు దశాబ్దాలుగా సేవలందించిన బలరామ మూర్తి స్టేట్ లెవిల్ లో వినియోగదారుల సమస్యల సాధనలో పేరు ప్రఖ్యాతులు సాదించాలని అకాంక్షించారు, ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘ ప్రతినిధులు నల్లా పెద్దకాపు, నేలపూడి నాగభూషణం, డి వెంకటేశ్వరరావు, కె ఈశ్వరరావు, అరిగెల శ్రీరామచంద్రమూర్తి, జె డి తదితరులు పాల్గొన్నారు

# దస్తావేజు లేఖర్ల పోరాటానికి వైఎస్సార్‌సీపీ మద్దతు..
# జీవో 396 ఉపసంహరించాలని డిమాండ్





**రావులపాలెం, పబ్లిక్ వ్యూ: జూలై 25::**కోనసీమ జిల్లా రావులపాలెంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, జీవో నెం. 396 ద్వారా రిజిస్ట్రేషన్ వ్యవస్థను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించే ప్రభుత్వ నిర్ణయం ప్రజల ఆస్తుల భద్రతకు ముప్పుగా మారుతుందని విమర్శించారు. దశాబ్దాలుగా ప్రజల నమ్మకాన్ని సంపాదించిన దస్తావేజు లేఖర్ల సేవలను పక్కనపెట్టడం సమంజసం కాదన్నారు. ఆర్ఎస్‌కే కేంద్రాల పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రైవేటీకరించడం వల్ల ప్రజల ఆస్తుల భద్రతపై అనుమానాలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. గతంలో రిజిస్ట్రేషన్ వ్యవస్థలో చిన్న మార్పులకే అభ్యంతరం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇప్పుడు పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణకు ప్రయత్నించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఐదు నుంచి ఆరు వేల మంది దస్తావేజు లేఖర్లతో పాటు డీటీపీ ఆపరేటర్లు, టైపిస్టులు, స్టాంపు విక్రేతలు తదితరులు కలిపి సుమారు 20 వేల మందికి పైగా ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జీవో నెం. 396ను ఉపసంహరించుకుని, దస్తావేజు లేఖర్లకు అధికారిక గుర్తింపు, లైసెన్సులు కల్పించి ప్రస్తుతం కొనసాగుతున్న విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. దస్తావేజు లేఖర్ల న్యాయమైన డిమాండ్లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారి సమస్యలను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని చిర్ల జగ్గిరెడ్డి హామీ ఇచ్చారు.

# తొలి ఏకాదశి వేళ ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**ఆత్రేయపురం పబ్లిక్ వ్యూ: జూలై 25:** కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.
ఈ ఆలయంలో శ్రీ మహావిష్ణువు ముందుభాగంలో పురుష రూపంలో, వెనుక భాగంలో జగన్మోహిని రూపంలో భక్తులకు దర్శనమివ్వడం ప్రత్యేకత. అలాగే స్వామివారి పాదాల మధ్య నుంచి నిత్యం పవిత్ర గంగాజలం ఉబికి రావడం ఈ క్షేత్ర మహిమగా భక్తులు విశ్వసిస్తారు. ఈ విశిష్టత కారణంగా ర్యాలి క్షేత్రం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. తొలి ఏకాదశి సందర్భంగా వేకువజామునే స్వామివారికి మేలుకొలుపు సేవ, సుప్రభాత సేవ, అలంకరణోత్సవం, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక దర్శనాలు, అర్చనలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. ఆలయ క్యూలైన్లు అన్ని భక్తులతో నిన్నుజంతో స్వామివారి దర్శనానికి కొద్ది సమయం భక్తులు క్యూ లైన్లు వేచి ఉండవలసిన పరిస్థితి నెలకొంది. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని వేలాది మంది భక్తులు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, కార్యనిర్వహణ అధికారి ద్వారపురెడ్డి సురేష్‌బాబు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.
సాయంత్రం ఆలయ సన్నిధిలో ర్యాలి గ్రామానికి చెందిన భక్తురాలు లలితా పారాయణం, లలితా సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమాలు ఆలయానికి విచ్చేసిన భక్తులకు భక్తి పారవశ్యాన్ని కలిగించాయి.



## నేడు వనువులమ్మ అమ్మవారి ఆషాఢం సారె సమర్పణ



**అంబాజీపేట, పబ్లిక్ వ్యూ: జూలై 25** :అంబాజీపేట, కొర్లపాటివారిపాలంలో కొలువై ఉన్న శ్రీ వనువులమ్మ అమ్మవారికి ఆషాఢ మాసం, వారాహి నవరాత్రుల సందర్భంగా సారె మహోత్సవాన్ని గ్రామస్తులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసారు. ఈ సారె కార్యక్రమం కొర్లపాటివారిపాలెం నుండి తూర్పు దిశాగా ప్రారంభమై మెయిన్ రోడ్డుకు చేరుకుని ఆలయానికి చేరుకుని అమ్మవారికి సారె సమర్పిస్తారని ఆలయకమిటి సభ్యులు తెలిపారు. వనువులమ్మ సారె వేడుకల్లో అధిక సంఖ్యలో మహిళలు పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, మిఠాయిలతో కూడిన సారెను మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారి కి ప్రత్యేక పూజలు జరుపుతారు.

## స్థానిక ఎన్నికల విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి




జ్యోతుల నవీన్

**కాకినాడ రూరల్, పబ్లిక్ వ్యూ: జూలై 25** : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, రానున్న స్థానిక సంస్థలు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఇంద్రపాలెంలోని కన్వెన్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, పార్టీకి కార్యకర్తలే ఊపిరి అని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం', ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 4 వేల సామాజిక పింఛన్ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే "కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన -- డోర్ టు డోర్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, స్థానిక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కూటమి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తల అభివృద్ధే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామని, కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితా సవరణలు, పార్టీ యాప్‌లో వివరాల నమోదుపై బూత్ స్థాయి నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేర్చాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని గ్రామ కమిటీ అధ్యక్షులను ప్రకటించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మేకా లక్ష్మణమూర్తి, కర్రి వెంకటరాజు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, క్లస్టర్, బూత్ కన్వీనర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏకలవ్య స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి....
# ర్యాలిలో జయంతి వేడుకల్లో పిలుపు







**ఆత్రేయపురం, పబ్లిక్ వ్యూ: జూలై 25:** కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి హైస్కూల్ సెంటర్‌లో శనివారం ఏకలవ్య మహారాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్రేయపురం మండల ఎరుకల అభివృద్ధి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక సంఘాల నాయకులు, యువత, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకలవ్య మహారాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయంతి వేడుకలను నిర్వహించి, ఏకలవ్యుడి జీవిత విశేషాలను స్మరించుకున్నారు.
కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆత్రేయపురం మండల ఎరుకల అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింగం గోవిందు మాట్లాడుతూ, మహాభారతంలో ఏకలవ్యుడు చూపిన గురుభక్తి, అచంచలమైన పట్టుదల, త్యాగస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. అవకాశాలు లేకపోయినా తన లక్ష్యాన్ని సాధించేందుకు ఏకలవ్యుడు చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.
నేటి యువత విద్య, ఉపాధి, ఉద్యోగం, క్రీడలు, సాంకేతిక రంగాలతో పాటు సమాజ సేవలోనూ ముందుండాలని, కష్టపడి లక్ష్యాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మానుపాటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మోజేష్ ప్రసన్నకుమార్, సంయుక్త కార్యదర్శి సింగం రాంబాబు తదితరులు పాల్గొని ఏకలవ్యుడి సేవలను కొనియాడారు. అనంతరం యువతకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువజన ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## తొలి ఏకాదశి సందర్భంగా గణపతి పీఠంలో ప్రత్యేక పూజలు




**కాజులూరు, పబ్లిక్ వ్యూ: జూలై 25**
తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వయంభు భోగి గణపతి పీఠంలో ఆదివారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విజయ కల్యాణ వెంకటేశ్వర స్వామికి సహస్ర తులసీ దళాలతో విష్ణు సహస్రనామార్చన, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి సేవకులు గోపద్మ వ్రతంలో పాల్గొని మహాహారతి సమర్పించారు. ఈ సందర్భంగా పీఠం ఉపాసకులు రమణరాజు మాట్లాడుతూ తొలి ఏకాదశి వ్రతానికి ఆధ్యాత్మికంతో పాటు శాస్త్రీయ ప్రాధాన్యం కూడా ఉందని, ఉపవాసం శరీరానికి విశ్రాంతి, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని వివరించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# రెంటికీ చెడ్డా చెవిరెడ్డి

పబ్లిక్ వ్యూ డెస్క్:
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒకప్పుడు అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మినబంటుగా చక్రం తిప్పిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు తీవ్ర అంధకారంలో పడినట్లే కనిపిస్తోంది. పార్టీలో ఆయనకు దక్కిన ప్రాధాన్యత, హోదా మరే నాయకుడికీ లభించలేదనడంలో సందేహం లేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఏకంగా ఒంగోలు లోక్‌సభ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగించడమే కాకుండా, ఎంపీ టికెట్ ఇచ్చి మరీ బరిలోకి దించారు. కానీ, మారిన పరిస్థితులు, అంతర్గతంగా బయటపడిన సంచలన నిజాలు జగన్ మోహన్ రెడ్డికి తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయని, ఫలితంగానే చెవిరెడ్డిని పార్టీ యాజమాన్యం పూర్తిగా పక్కన పెట్టేసిందనే చర్చ వైసీపీ వర్గాల్లో తీవ్రంగా సాగుతోంది. జగన్ అగ్రహానికి ప్రధాన కారణం లిక్కర్ స్కామ్ వ్యవహారమేనని పార్టీ వర్గాలు నమ్ముతున్నాయి. పాలనలో మద్యం విధానం రూపకల్పన, డిస్టిలరీల వ్యవహారాల్లో చెవిరెడ్డి కీలక పాత్ర పోషించారని, అయితే ఆ ప్రక్రియలో జగన్ రెడ్డికి, పార్టీకి తెలియకుండా పెద్ద ఎత్తున నిధులు మళ్లించి, తన స్వప్రయోజనాల కోసం డబ్బులు మిగుల్చుకున్నారని సిట్ లెక్కల్లో తేలింది. మద్యం కుంభకోణంలో సొంత మనుషులే తనను మోసం చేశారనే క్లారిటీ జగన్‌కు రావడంతో, చెవిరెడ్డి పట్ల ఉన్న నమ్మకం కాస్తా తీవ్ర అసంతృప్తిగా మారింది. ఆ దెబ్బతోనే ఆయనకు జగన్ దగ్గర ఎంట్రీ బంద్ అయిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లో నిత్యం దర్శనమిచ్చే చెవిరెడ్డి, ఇప్పుడు కనీసం జగన్ పక్కన నిలబడే అర్హతను కూడా కోల్పోయినట్లయింది. గత కొన్ని నెలలుగా జగన్ మీడియా సమావేశాల్లో కానీ, ముఖ్యమైన పార్టీ సమావేశాల్లో కానీ ఆయనెక్కడా కనిపించకపోవడం ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డికి తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ దక్కే అవకాశాలు దాదాపు శూన్యమని పొలిటికల్ కారిడార్‌లో టాక్ నడుస్తోంది. పరిస్థితిని బట్టి చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఆయన కుమారుడు మోహిత్ రెడ్డికి ఏమైనా అవకాశం కల్పిస్తారా అంటే.. అప్పటివరకు ఉండే రాజకీయ సమీకరణాలు, జగన్ ఆలోచనా విధానాన్ని బట్టి అది కూడా అనుమానాస్పదమేనని తెలుస్తోంది. సజ్జల వర్గం గనుక చెవిరెడ్డిని మరింతగా టార్గెట్ చేస్తే, ఆయన ఇక వైసీపీలో మనుగడ సాగించడం అసాధ్యమనే భావనకు పార్టీ శ్రేణులు వస్తున్నాయి. జగన్ దయ కోల్పోయిన నాయకుడికి వైసీపీలో భవిష్యత్తు లేదనేది బహిరంగ సత్యం. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాల్సిన నాయకుడే నమ్మకద్రోహం' చేశాడనే ముద్ర పడటంతో, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ జీవితానికి గండం తెచ్చి పెట్టింది. సజ్జల వ్యూహాలకు బలైపోతున్న చెవిరెడ్డి, వైసీపీని వీడి వేరే దారి చూసుకుంటారా లేక రాజకీయంగా మౌనం పాటిస్తూ కాలానికి వదిలేస్తారా అనేది వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా, వైఎస్ జగన్ సొంత గుడారంలో చెవిరెడ్డి చాప్టర్ దాదాపు ముగింపునకు వచ్చిందనేది ఎక్కువ మంది నమ్ముతున్న అంశం.

# ప్రత్యక్ష ఎన్నికల దిశగా అడుగులు



పబ్లిక్ వ్యూ డెస్క్:
ఆంధ్రప్రదేశ్ రాజకీయం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఓ భారీ మలుపు తిరగబోతోంది. స్థానిక సంస్థల్లో ఏళ్ల తరబడి శాపంగా మారిన క్యాంప్ రాజకీయాలు , బేరసారాలు, బెదిరింపులకు శాశ్వతంగా చరమగీతం పాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య సంస్కరణకు రూపకల్పన చేస్తున్నారు. మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా పరిషత్ ( చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులను ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పరోక్ష ఎన్నికల పేరిట స్థానిక సంస్థల్లో సాగుతున్న ప్రజాస్వామ్య హననాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు భావిస్తున్నారు. పరోక్ష ఎన్నికల విధానంలో గ్రామ, వార్డు స్థాయి ప్రజాప్రతినిధులను ఎన్నుకున్న తర్వాత, వారు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ క్రమంలో అధికార బలం, ఆర్థిక ప్రాబల్యం, పోలీసు వ్యవస్థ దుర్వినియోగం పీక్ స్టేజ్‌కు చేరుకుంటాయి. మెజార్టీ రాని అధికార పార్టీలు కూడా ప్రతిపక్షాల నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులను రిసార్టులకు తరలించడం, క్యాంపులు నిర్వహించడం, రకరకాల ఒత్తిళ్లకు గురిచేసి తమవైపు తిప్పుకోవడం ఆనవాయితీగా మారింది. చివరికి ప్రజల తీర్పు ఒకటైతే, పీఠంపై కూర్చునేది మరొకరయ్యే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ అక్రమ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే ప్రజల చేతికే నేరుగా ఓటు హక్కు ఇవ్వడమే ఏకైక మార్గమని భావిస్తున్నారు. సాధారణంగా ఏ అధికార పార్టీ కూడా ఇటువంటి ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని తీసుకురావడానికి సాహసించదు. ఎందుకంటే, పరోక్ష విధానం ఉంటే వార్డుల్లో సీట్లు తగ్గినా, సర్పంచ్ లేదా కౌన్సిలర్లను లొంగదీసుకుని మున్సిపాలిటీలు, జడ్పీలను కైవసం చేసుకునే వెసులుబాటు అధికారంలో ఉన్న పార్టీకి ఉంటుంది. అయితే, అక్రమ మార్గాల్లో పీఠాలను దక్కించుకునే సంస్కృతి కంటే, పారదర్శకమైన ప్రజా తీర్పుకే ప్రాధాన్యత ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. పరోక్ష ఎన్నికల్లో జరిగే కోట్లాది రూపాయల బేరసారాలకు స్వస్తి పలికితే, స్థానిక సంస్థల్లో జవాబుదారీతనం పెరుగుతుందనేది నమ్మకం. గత చరిత్రను పరిశీలిస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో తొలిసారిగా మున్సిపల్ చైర్మన్లు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులకు నేరుగా ప్రజలే ఓటు వేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2000వ దశకం ప్రారంభంలో చంద్రబాబు హయాంలోనూ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను నేరుగా ఎన్నుకునే పద్ధతి నడిచింది. అయితే, కౌన్సిల్‌లో ఒక పార్టీకి మెజార్టీ ఉండి, మేయర్, చైర్మన్ మరొక పార్టీకి చెందినవారు గెలిస్తే పాలనలో ప్రతిష్టంభన ఏర్పడుతోందనే నెపంతో తర్వాతి ప్రభుత్వాలు మళ్లీ పరోక్ష విధానానికే మొగ్గు చూపాయి. చట్టపరమైన కోణంలో చూస్తే.. భారత రాజ్యాంగంలోని 243జ పంచాయతీలు, 243= మున్సిపాలిటీలు నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల అధ్యక్షుల ఎన్నికల విధానాన్ని నిర్ణయించే సర్వాధికారాలు రాష్ట్ర శాసనసభలకే ఉన్నాయి. దీనికోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం-1994 , అలాగే ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం-1965 , మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం-1994లకు అసెంబ్లీలో సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత కూటమికి అసెంబ్లీలో అత్యధిక మెజార్టీ ఉన్నందున, ఈ చట్టసవరణ చేయడం ప్రభుత్వానికి సునాయాసమైన ప్రక్రియే కానుంది. ఈ ప్రత్యక్ష విధానం అమల్లోకి వస్తే రాజకీయ పార్టీలపై, స్థానిక నాయకత్వంపై తీవ్ర ప్రభావం పడనుంది. కేవలం డబ్బు సంచులతో కౌన్సిలర్లను కొనుగోలు చేసే ధనస్వామ్య నాయకులకు కాలం చెల్లి, ప్రజల్లో మంచి గుర్తింపు, ఆమోదయోగ్యత ఉన్న నాయకులకే పార్టీలు బీ-ఫారాలు ఇవ్వాల్సి వస్తుంది. ఒక వేళ కౌన్సిల్‌లో ప్రతిపక్షాల బలం ఎక్కువగా ఉన్నా, ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన మేయర్, చైర్మన్ బడ్జెట్ ఆమోదం, పాలనా నిర్ణయాల్లో అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అధికారంలో ఉండి కూడా పరోక్ష లబ్ధిని వదులుకుని ప్రత్యక్ష ఎన్నికలకు వెళ్లడం అనేది ఒక రాజకీయ తెగువగా అభివర్ణించవచ్చు. ఈ ప్రతిపాదన గనుక చట్టరూపం దాల్చి అమల్లోకి వస్తే, భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆంధ్రప్రదేశ్ స్థానిక పాలనలో మార్గదర్శిగా నిలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి

# అమర్ రాజా చుట్టూ రాజకీయం




పబ్లిక్ వ్యూ డెస్క్
తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి గిగా కారిడార్‌లో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ సంస్థకు చెందిన అడ్వాన్స్‌డ్ కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ విజయవంతంగా ప్రారంభమవ్వడం పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. నాలుగు దశాబ్దాలుగా చిత్తూరు నేలను కేంద్రంగా చేసుకుని ఎదిగిన ఒక స్వదేశీ దిగ్గజ సంస్థ, ఏకంగా 9,500 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించే లిథియం-అయాన్ గిగాఫ్యాక్టరీ ప్రాజెక్టును పొరుగు రాష్ట్రానికి తరలించాల్సి రావడంపై ఏపీలో రాజకీయం ప్రారంభమయింది. ఈ పరిణామాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగానికి జరిగిన తీరని లోటుగా అభివర్ణిస్తూ, తెలుగుదేశం పార్టీ గతాన్ని తవ్వి తీస్తూ వైఎస్సార్‌సీపీపై తీవ్రంగా విమర్శలు చేస్తోంది. ఈ ప్రారంభోత్సవం వెనువెంటనే ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమాల వేదికగా చేసిన ప్రకటన ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమరరాజా సంస్థపై సాగిన రాజకీయ కక్షసాధింపు చర్యలు, వేధింపుల కారణంగానే రాష్ట్రం ఒక చారిత్రక పారిశ్రామిక అవకాశాన్ని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరరాజా ఛైర్మన్ గల్లా జయదేవ్ కుటుంబానికి ఏపీ సమాజం క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితిని గత ప్రభుత్వం తెచ్చిపెట్టిందని, నాటి జగన్ రెడ్డి సర్కార్ అవలంబించిన విధ్వంసకర విధానాలే ఈ ప్రాజెక్ట్ తెలంగాణ పాలమూరు రంగానికి వెళ్లడానికి కారణమని లోకేష్‌తో పాటు టీడీపీ శ్రేణులు తీవ్రస్థాయిలో విమర్శలు ప్రారంభించాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమరరాజా గ్రూప్‌ను రాజకీయ లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్న ఆరోపణలుఉన్నాయి. గల్లా జయదేవ్ టీడీపీ ఎంపీగా ఉండటంతో, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా ప్లాంట్ల మూసివేత నోటీసులు ఇవ్వడం, విద్యుత్, నీటి సరఫరాను అడ్డుకోవడం, కేటాయించిన 253 ఎకరాల పారిశ్రామిక భూములను రద్దు చేసేందుకు ప్రయత్నించడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయి. ఈ తీవ్ర ఒత్తిళ్లు, అనిశ్చితి వాతావరణాన్ని తట్టుకోలేకనే అమరరాజా తన భవిష్యత్ విస్తరణ అయిన లిథియం-అయాన్ ఈవీ బ్యాటరీ క్లస్టర్‌ను తెలంగాణకు తరలించాల్సి వచ్చిందని పారిశ్రామిక నిపుణులు సైతం విశ్లేషిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ఒకరి నష్టం మరొకరికి లాభంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ యువతకు రావాల్సిన వేలాది ఉద్యోగాలు, రాష్ట్రానికి దక్కాల్సిన కోట్ల రూపాయల పన్ను ఆదాయం నేడు తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాకు దక్కాయి. తెలంగాణ ప్రభుత్వం సమకూర్చిన అనుకూల వాతావరణంతో దివిటిపల్లి వద్ద అమరరాజా తన ఆసియాలోనే అతిపెద్ద గిగాఫ్యాక్టరీల్లో ఒకదానిని సాకారం చేసుకుంటోంది. చిత్తూరు ప్రాంతంలో ఉపాధి ఆశలు అడుగంటిపోగా, పొరుగు రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారడంపై రాయలసీమ ప్రజల్లోనూ, వ్యాపార వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రస్తుతం ఏపీలోని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని ఒక పదునైన కేస్ స్టడీగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా వ్యూహం సిద్ధం చేసింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అవలంబించిన కక్షసాధింపు పారిశ్రామిక విధానాలు ఎవరికీ శ్రేయస్కరం కావని, దాంతో రాష్ట్ర ప్రతిష్ట ఏ విధంగా దెబ్బతిన్నదో వివరించడానికి జిల్లాల వారీగా ప్రచారానికి సిద్ధమవుతోంది. గతం గడిచిపోయినా.. అమరరాజా గ్రూప్ ఏపీలో చేపట్టబోయే ఏ ఇతర నూతన విస్తరణ ప్రాజెక్టులకైనా తమ ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తుందని, పూర్తి సహకారాన్ని అందిస్తుందని నారా లోకేష్ పునరుద్ఘాటించారు. కేవలం ఒక్క అమరరాజాయే కాకుండా, గతంలో రాష్ట్రం నుంచి బయటకు వెళ్లిపోయిన సుజలాన్, ఫాక్స్‌కాన్ అసెంబ్లీ యూనిట్లు, ఇతర చిన్న-తరహా పరిశ్రమల నిర్వాహకులకు మళ్లీ భరోసా కల్పిస్తూ ఏపీలో పారిశ్రామిక పునరుజ్జీవనానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇది 'జగన్ మార్క్ పాలనా వైఫల్యం'పై పోరాటానికి టీడీపీకి దొరికిన బలమైన ఆయుధంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ పారిశ్రామిక రాజకీయం ఏపీలో మరింత వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

## 'మీభూమి-బ్లాక్ చెయిన్'

పబ్లిక్ వ్యూ డెస్క్: భూ రికార్డుల నిర్వహణలో సాంకేతిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో విడివిడిగా ఉన్న భూ సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ, రాష్ట్రంలోని భూ రికార్డులకు సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్‌గా నిలిచే 'మీభూమి--బ్లాక్ చెయిన్' వ్యవస్థను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పుగోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రస్తుతం వెబ్‌ల్యాండ్ ద్వారా భూ రికార్డులు డిజిటలైజ్ అయినప్పటికీ, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో సమాచారం వేర్వేరుగా ఉండటం వల్ల డేటా వ్యత్యాసాలు, రికార్డుల్లో మార్పులను గుర్తించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా మీ భూమి--బ్లాక్ చెయిన్ వ్యవస్థను రూపొందించారు. చీ×జ ఆంధ్రప్రదేశ్, చీ×జ బెంగళూరులోని సెంటరాఫ్ ఎక్స్ లైన్స్ ఇన్ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సంస్థలు సంయుక్తంగా హైపర్ లెడ్జర్ ఫ్యాబ్రిక్ టెక్నాలజీతో ఈ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఈ వ్యవస్థలో ప్రతి భూ పార్సెల్‌కు ప్రత్యేక బ్లాక్‌చెయిన్ గుర్తింపు కల్పిస్తారు. ప్రతి లావాదేవీ టాంపర్-ప్రూఫ్, సెక్యూర్టీతో జరగనుంది. భూ రికార్డుల్లో ఎలాంటి మార్పు చేయాలన్నా ప్రభుత్వం నిర్దేశించిన ఆన్‌లైన్ సేవల ద్వారానే ఇకపై సాధ్యమవుతుంది. ఒక భూ పార్సెల్‌కు సంబంధించిన అన్ని రకాల లావాదేవీలు, వాటి ప్రతి వెర్షన్ సహా శాశ్వతంగా నమోదయ్యేలా వ్యవస్థను తీర్చిదిద్దారు. ఇక ప్రతి లావాదేవీని ఏ అధికారి, ఎప్పుడు నిర్వహించారనే వివరాలు కూడా శాశ్వతంగా రికార్డుల్లో ఉంటాయి. రికార్డుల్లో ఏమైనా వ్యత్యాసం ఉంటే లావాదేవీ వెంటనే ఆగిపోయేలా వ్యవస్థను రూపొందించారు. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న ఈ వ్యవస్థలో ప్రస్తుతం ఆటో మ్యూటేషన్, సబ్-డివిజన్, ఎక్స్‌టెంట్ కరెక్షన్ సహా ఎనిమిది పౌర సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. వ్యవసాయం, మత్స్యశాఖ, గనులు, పరిశ్రమలు, విద్యుత్ శాఖ, సీఆర్‌డీఏ, ఆర్థిక సంస్థలు వంటి విభాగాలు కూడా అవసరమైన మేరకు ఈ సమాచారాన్ని వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. మొదటి దశలో కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పుగోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల పరిధిలోని అస్పరి, పెనుమూరు, రేపల్లె, గన్నవరం, కడియం, గుమ్మలక్ష్మీపురం, కొత్తవలస మండలాల్లో ఈ పైలట్ ప్రాజెక్టుగా అమలుకానుంది. ఈ పైలట్ ప్రాజెక్టులో 89 రీ-సర్వే గ్రామాలు, 1,37,763 ల్యాండ్ పార్సెల్ మ్యాప్‌లు కవర్ అవుతున్నాయి.

## ఆర్గానిక్ బాటలో జగన్

పబ్లిక్ వ్యూ డెస్క్: డిజిటల్ ప్రపంచంలో పెయిడ్ ట్రాఫిక్ కోసం చాలా మంది డబ్బులు కడుతూంటారు. తమ పోస్టులకు రీచ్ రావడానికి.. తాము చేసే ప్రకటనల్ని ఎక్కువ మంది చూడటానికి.. తమ వీడియోలను ఎక్కువ మంది చూడటానికి డబ్బులు కడుతూంటారు. అయితే నిజానికి అలా కట్టడం వల్ల ఎక్కువ మంది చూడరు. నెంబర్స్ మాత్రమే కనిపిస్తాయి. అంటే ప్రయోజనం కనిపిస్తుంది కానీ.. పనికి రాదు. జగన్ రెడ్డి కూడా అదే మార్క్ రాజకీయాలు చేస్తున్నారు. పూర్తిగా పెయిన్ పాలిటిక్స్ చేస్తూ...ఆర్గానిక్ బాటను మర్చిపోయారు. రాజకీయ నాయకుడు ఏదైనా కార్యక్రమం చేస్తే ప్రజల భాగస్వామ్యం ఉండేలా చేసుకోవాలి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన, సహజమైన సమస్యలను పట్టుకుని బాధితుల మధ్యకు వెళ్తున్నప్పుడు వారిని కలవాలి. కానీ జగన్ రెడ్డి ఆ సమస్య పేరుతో తాను ఓ డ్రామా సృష్టించుకుని దానిలో నటించి వెళ్లిపోతారు. సమస్య ఏదైనా సరే, దాని చుట్టూ కొంతమంది నేతలతో ఒక ఆర్టిఫిషియల్ డ్రామా నడిపిస్తే చాలు రాజకీయం చేయవచ్చని జగన్ భావిస్తున్నారని, కానీ ఈ వ్యూహం ప్రజల్లో ఆయన నమ్మకాన్ని మరింత దిగజారుస్తోంది. ఇటీవల అక్వా రైతులు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారంటూ వైఎస్సార్‌సీపీ పెద్ద ఎత్తున హడావుడి చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో అక్వా రైతుల వద్దకు వెళ్లి వారి బాధలు వినకుండా.. ఫేక్ సభ పెట్టి .. పార్టీ నేతలతో మాట్లాడి డ్రామా పాలిటిక్స్ చేశారు. ఈ పోరాటం ఏ ఒక్క అసలైన అక్వా రైతునూ కదిలించలేకపోయింది. ఇప్పుడు అదే తరహా మైండ్ గేమ్ పొగాకు రైతుల విషయంలోనూ పునరావృతమవుతోంది. అసలైన రైతులతో కనెక్ట్ కాకుండా, కేవలం కెమెరాల ముందూ, ముందస్తుగా సిద్ధం చేసిన స్క్రిప్ట్‌ల చుట్టూ రాజకీయాలు నడపడం వల్ల ప్రతిపక్షంగా సాధించే ప్రయోజనమేమీ లేకుండా పోతోంది. ఈ శైలి వెనుక జగన్ ఎదుర్కొంటున్న ఓ రకమైన ఆత్మన్యూనతా భావం ఉంది. తాను బయటకు వెళ్తే జనాలు రారేమో, భద్రత లేదా ఆదరణ విషయంలో వ్యతిరేక సంకేతాలు వెళ్తాయేమో అనే ముందస్తు భయంతోనే ఆయన కృత్రిమ వాతావరణాన్ని, సొంత పార్టీ క్యాడర్‌తో సభలను ఏర్పాటు చేసుకుని రాజకీయం మమేకం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ప్రజాకర్షణ ఉన్న నాయకుడిగా పేరొందిన జగన్.. ఇలా ఆర్టిఫిషియల్ పరిమితులకు పరిమితం కావడం వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి వంటి సలహాదారుల బ్రెయిన్ వాష్ ప్రభావం చాలా ఉందనేది సొంత పార్టీ నేతల ఆవేదన. కానీ జగన్ రాజకీయం అంటే డ్రామాలే అని గట్టిగా నమ్ముతున్నారు.

## పంట కాలువలో ముగ్గురు దుర్మరణం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ...

పబ్లిక్ వ్యూ డెస్క్: రామచంద్రపురం మండలం వెంకటపాలెం గ్రామ సమీపంలోని పంట కాలువలో స్నానానికి దిగిన ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది.

ఈ ఘటనలో కనికెళ్ళ రంజిత్ కుమార్(15), బొక్క వీరేంద్ర(18), వేమన పావని(15) మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మృతులు కపిలేశ్వరపురం మండలం అంగర, పడమర ఖండ్రిక, తాతపూడి గ్రామాలకు చెందినవారు. వీరు అక్కాచెల్లెళ్ల పిల్లలు కాగా ప్రస్తుతం హైదరాబాద్ లో నివసిస్తున్నారు. రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామంలోని అమ్మ ఇంటికి నిన్న జరిగిన తాతయ్య సంస్కార కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చారు. ఈరోజు సమీపంలోని వెంకటపాలెం పంట కాలువలో స్నానానికి వెళ్లి ఈ ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు మంత్రి సుభాష్ తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ ఘటనతో వెలంపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## స్థానిక ఎన్నికల ఎఫెక్ట్: కుప్పంలో బాబు సతీమణి పర్యటన!

పబ్లిక్ వ్యూ డెస్క్:వచ్చే రెండు మాసాల్లో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి పార్టీలు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయి. ముఖ్యంగా సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఈ దఫా క్లీన్ స్వీప్ చేయాలన్న లక్ష్యంతో టీడీపీ అడుగులు వేస్తోం ది. గతంలో ఇక్కడి పంచాయతీల్లో వైసీపీ అనుకూల వ్యక్తులు పాగా వేశారు. ఇక, ఇప్పుడు పూర్తిస్థాయిలో టీడీపీ హవా కనిపించాలన్న ఉద్దేశం ఉంది. ఈ నేపథ్యంలో కుప్పంపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్న సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి.. కుప్పంలో నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ పర్యటన గతానికి భిన్నంగా ఉండనుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిజానికి ఇటీవల కాలంలో భువనేశ్వరి కుప్పంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టా రు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక కార్యక్రమాలను కూడా చేస్తున్నారు. మహిళలకు ఉపాధి మార్గాలను కూడా చూపిస్తున్నారు. ప్రతి ఇంట్లోనూ సంక్షేమ పథకాలు అందేలా కూడా చర్యలు తీసుకున్నారు. ఇక, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ ఫలాలన్నీ.. పార్టీకి పరోక్షంగా దక్కేలా చేయాలన్న వ్యూహం కనిపిస్తోంది. అందుకే నేరుగా భువనేశ్వరి రంగంలోకి దిగుతున్నారన్న చర్చ టీడీపీ నేతల మధ్య విని పిస్తోంది. ఈ నెల 27 నుంచి నారా భువనేశ్వరి కుప్పంలో పర్యటించనున్నారని నాయకులు తెలిపారు. నాలుగు రోజులు నాలుగు మండలాల్లో ప్రజలతో ఆమె మమేకం అవుతారు. అదేసమయంలో పార్టీ కార్యక ర్తలు, నాయకులతోనూ భువనేశ్వరి చర్చిస్తారు. పలు గ్రామాలతో పాటు, స్కూళ్లను సందర్శించనున్న భువనేశ్వరి.. ప్రభుత్వం పరంగా జరుగుతున్న అభివృద్ధిని మరింత సమగ్రంగా తెలుసుకోవడంతోపాటు ప్రజలకు కూడా వివరించనున్నారు. అలానే.. 'ఎన్టీఆర్ ట్రస్ట్' ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు. మహిళలు, విద్యార్థులతో భువనే శ్వరి ముఖాముఖి నిర్వహిస్తారు. మొత్తంగా.. కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేయడంతోపాటు.. ప్రజలను స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేసేలా ఆమె ప్రణాళిక ఉంటుందని పార్టీ నాయకులు చెబుతున్నారు.


# ఫ్యాషన్ ఐకాన్ ఫరియా అబ్దుల్లా కిల్లర్ లుక్

ఫ్యాషన్ ఐకాన్ ఫరియా అబ్దుల్లా కిల్లర్ లుక్

కేవలం ఐదేళ్లలో ఇండస్ట్రీలో ఎంతో తెలివిగా సెలక్టివ్ గా కెరీర్ బండిని నడిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది ఈ భామ. పూర్తి వివరాల్లోకి వెళితే..చిట్టి ఫరియాగా తెలుగు వారి గుండెల్లో స్థిరపడిపోయింది ఫరియా అబ్దుల్లా. కేవలం ఐదేళ్లలో ఇండస్ట్రీలో ఎంతో తెలివిగా సెలక్టివ్ గా కెరీర్ బండిని నడిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది ఈ భామ. పూర్తి వివరాల్లోకి వెళితే..



జాన్వీ కపూర్ ఫ్యాషన్ మీరు స్టార్లను చూస్తారు



టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా గ్లామర్ అండ్ ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పుడూ తనదైన మార్కును చూపిస్తూనే ఉంటుంది. ఇటీవల -డాన్స్ ఐకాన్ సీజన్ 2- వేదికపై ఈ భామ ధరించిన కస్టమ్ మేడ్ డెనిమ్ చీర సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. సాంప్రదాయ చీరకట్టుకి భిన్నంగా... స్ట్రీట్‌వేర్ యాటిట్యూడ్‌తో డెనిమ్ మెటీరియల్.. బూట్స్ -బెల్ట్‌లతో ఐశ్వర్య డిజైన్ చేసిన ఈ ఫ్యూజన్ లుక్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. శక్తి స్మరణ్ ఫోటోగ్రఫీ, అనుషా అలీ మేకప్‌లో ఫరియా సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్‌ను క్రియేట్ చేసిందంటూ నెటిజన్లు కామెంట్ల రూపంలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. చిట్టి కిల్లర్ లుక్ అదిరిపోయిందంటూ కితాబు దక్కింది.ఫరియా అబ్దుల్లా 2026లో కూడా వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఏడాది -అనగనగా ఒక రాజు- చిత్రంలో పీతాంబరిగా కామియో పాత్రలో మెరవగా, -గాయపడ్డ సింహం- చిత్రంలో షాలిని అనే బలమైన పాత్రతో అలరించింది.

వీటితో పాటు తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంగా తెరకెక్కుతున్న -సిగ్మా-లోనూ ఫరియా కీలక పాత్ర పోషిస్తోంది. నటనలోనే కాకుండా డాన్స్, పాటల రచన, సింగింగ్‌లోనూ ప్రయోగాలు చేస్తూ తన బహుముఖ ప్రజ్ఞను నిరూపించుకుంటోంది. ప్రత్యేకించి ఫరియా నటిస్తున్న -సిగ్మా- సినిమా ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకి సిద్ధమవుతోంది. ఈ తమిళ-తెలుగు ద్విభాషా యాక్షన్ థ్రిల్లర్ లో ఫరియా అబ్దుల్లాతో పాటు సౌత్ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ నటీనటులు సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఒక సరికొత్త కాన్సెప్ట్, సమాజంలో వైవిధ్యమైన నేపథ్యం ఉన్న పాత్రల చుట్టూ తిరిగే కథాంశంతో ఈ చిత్రం రూపుదిద్దుకుందని తెలుస్తోంది. ఈ చిత్రం ద్వారా తమిళంలో కూడా ఫరియా బలమైన పునాది వేసుకోవాలని భావిస్తోంది.

### ఈ ఐదేళ్లలో సాధించింది ఏమిటి?

2021లో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ -జాతి రత్నాలు- సినిమాలో -చిట్టి- (అడ్వకేట్ షామిలి) పాత్రతో కెరీర్ ప్రారంభించిన ఫరియా.. ఈ ఐదేళ్ల కాలంలో సుమారు ఏడెనిమిది సినిమాలలో నటించింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, బంగార్రాజు, లైక్ షేర్ ఽ సబ్‌స్క్రైబ్, రావణాసుర, ఆ ఒక్కటీ అడక్కు, కల్కి 2898-ఏడీ, మత్తు వదలరా 2, గుర్రం పాపిరెడ్డి.. ఇలా వరుస అవకాశాలు దక్కించుకుంది. నటిగా మాత్రమే కాకుండా కొరియోగ్రాఫర్‌గా, లిరిసిస్ట్‌గా, సింగర్‌గా కూడా తన ప్రతిభను చాటుకుంది. తొలి చిత్రంతోనే విశేష గుర్తింపు తెచ్చుకుని... ఐదేళ్లలో ఇన్ని విభిన్నమైన ప్రాజెక్ట్‌లలో భాగమవ్వడం ఒక నటిగా గొప్ప విషయమేనని చెప్పవచ్చు. అయితే ఫరియాలో ఉన్న అపారమైన ప్రతిభ, స్క్రీన్ ప్రెజెన్స్, కమాండింగ్ పర్సనాలిటీకి తగినట్లుగా పరిశ్రమలో తనకు మరింత పెద్ద అవకాశాలు, సోలో హిట్ చిత్రాలు రావాల్సి ఉందనేది విశ్లేషకులు-అభిమానుల అభిప్రాయం. కేవలం కామియోలు, సెకండ్ లీడ్ లేదా సపోర్టింగ్ పాత్రలకే పరిమితం చేయకుండా... తనలోని పూర్తి స్థాయి నటిని బయటకు తీసే విధంగా ప్రధాన పాత్రలతో కూడిన లీడ్ ఆఫర్లు ఇస్తే ఫరియా స్టార్ గా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకునే అవకాశం ఉంది.



ప్రతి లుక్‌ని ఎలా రాక్ చేయడం శ్రీముఖికి తెలుసు

## బౌలర్‌గా వైభవ్ సూర్యవంశీ..! బౌలింగ్ కోచ్ ఆసక్తికర విషయాలు

- ప్రస్తుతానికి బ్యాటింగ్‌పైనే పూర్తి దృష్టి
- సీఓఈలో బౌలింగ్‌పై ప్రత్యేక శిక్షణ ఇస్తామన్న సునీల్ జోషి
- పురోగతి కనిపిస్తే వేగంగా బౌలర్‌గా తీర్చిదిద్దే యత్నం
- సూర్యాంశ్ షెడ్గేపై ఓర్పు అవసరమన్న జోషి
- తిలక్, అభిషేక్ కూడా బౌలింగ్ ఆప్షన్లేనని వ్యాఖ్య



పబ్లిక్ వ్యూ డెస్క్:జింబాబ్వేతో తొలి టీ20లో మెరుపు అర్ధశతకంతో ఆకట్టుకున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తు ప్రణాళికలపై తాత్కాలిక బౌలింగ్ కోచ్ సునీల్ జోషి ఆసక్తికర విషయం వెల్లడించాడు. అతణ్ని బౌలర్‌గా కూడా తీర్చిదిద్దే ఆలోచనలో భారత జట్టు ఉందని తెలిపాడు. ప్రస్తుతం వైభవ్ బ్యాటింగ్‌పైనే పూర్తి దృష్టి పెట్టామని, బౌలింగ్‌ను దశలవారీగా మెరుగుపరుస్తామని చెప్పాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో అవకాశం దొరికినప్పుడల్లా వైభవ్ బౌలింగ్‌పై ప్రత్యేకంగా పని చేస్తామని జోషి తెలిపాడు. బౌలింగ్‌లో కూడా అతడు పురోగతి సాధిస్తే, ఆ నైపుణ్యాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నాడు. అలాగే యువ ఆల్‌రౌండర్ సూర్యాంశ్ షెడ్గేను హార్దిక్ పాండ్యా లేదా శివమ్ దూబేతో పోల్చవద్దని జోషి సూచించాడు. అతడు భారత జట్టులో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకునే దిశగా ఉన్నాడని, అతనిపై ఓర్పుతో నమ్మకం ఉంచాలని అన్నాడు. టీ20 జట్టులో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హర్ష్ దూబే వంటి బ్యాటర్లు కూడా అవసరమైతే బౌలింగ్ చేయగలరని జోషి చెప్పాడు. వీరితో డాట్ బంతులు ఎక్కువగా వేయడం, ప్రాథమిక అంశాలపై దృష్టి పెట్టడం వంటి విషయాలపై నిరంతరం చర్చలు జరుగుతున్నాయని వెల్లడించాడు.

## షమీని జీరో చేశారు.. బుమ్రా లేకపోతే కప్ గెలవలేం

- సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని విస్మరించడంపై శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి
- బుమ్రా ఉంటేనే భారత్‌కు ప్రపంచకప్ గెలిచే అవకాశం ఉందని వ్యాఖ్య
- వన్డే ఫార్మాట్‌కు యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ సరిపోడన్న మాజీ కెప్టెన్
- ప్రపంచకప్ దృష్ట్యా బుమ్రా వర్క్‌లోడ్ నిర్వహణ అత్యంత కీలకమని సూచన



పబ్లిక్ వ్యూ డెస్క్:టీమిండియా మాజీ కెప్టెన్, ప్రముఖ కామెంటేటర్ కృష్ణమాచారి శ్రీకాంత్.. భారత జట్టు బౌలింగ్ వనరులపై, 2027 ప్రపంచకప్ సన్నాహకాలపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని జట్టు యాజమాన్యం పూర్తిగా విస్మరించడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. గత ప్రపంచకప్‌లో హీరోగా నిలిచిన ఆటగాడిని ఇప్పుడు అనామకుడిగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు.

స్టార్ స్పోర్ట్స్ నిర్వహించిన ఒక చర్చా కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. "2023 ప్రపంచకప్‌లో 24 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన ఆటగాడు మహమ్మద్ షమీ. అలాంటి అద్భుతమైన బౌలర్‌ను యాజమాన్యం ఇప్పుడు పూర్తిగా పక్కనపెట్టడం నాకు చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది. అతడిని ఒక రకంగా ఎవరూ పట్టించుకోని వ్యక్తిగా (నోబడీ) మార్చేశారు" అని అన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత షమీ ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదని, దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా అతనికి అవకాశం ఇవ్వకపోవడం దారుణమని పేర్కొన్నాడు.అదే సమయంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రాముఖ్యతను శ్రీకాంత్ నొక్కిచెప్పాడు. "ప్రపంచకప్‌లో భారత్ గెలవాలంటే బుమ్రానే కీలకం. అతను జట్టులో ఉంటేనే భారత్‌కు ప్రపంచకప్ గెలిచే అవకాశం ఉంది. బుమ్రా లేకపోతే, మిగతా బౌలర్లతో ఆ ఛాన్స్ లేదు. అతను టీమిండియాకు దొరికిన ఓ అన్‌కట్ డైమండ్. ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యం" అని స్పష్టం చేశాడు.మరోవైపు యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వన్డే ఫార్మాట్‌కు సరిపోడని శ్రీకాంత్ కుండబద్దలు కొట్టాడు. "అర్ష్‌దీప్ 50 ఓవర్ల ఆటకు సరిపోడు. బంతి స్వింగ్ అయితేనే అతని బౌలింగ్ ప్రభావవంతంగా ఉంటుంది. రెండు ఓవర్ల తర్వాత స్వింగ్ ఆగిపోతే తేలిపోతాడు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లోనూ ఇదే చూశాం. మొదటి ఓవర్ అద్భుతంగా వేశాడు, ఆ తర్వాత బ్యాటర్లు అతడిని చితక్కొట్టారు" అని విశ్లేషించాడు. దక్షిణాఫ్రికా పిచ్‌లపై ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్ రాణించగలరని, వారితో పాటు ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, మొహ్సిన్ ఖాన్ వంటి యువ బౌలర్లను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించాడు.

## రెండో టీ20లో జింబాబ్వే చిత్తు.. టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్



పబ్లిక్ వ్యూ డెస్క్: : జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌ను టీమ్ఇండియా 2-0తో కైవసం చేసుకుంది. శనివారం ఏకపక్షంగా సాగిన రెండో టీ20లో భారత్ 90 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 5 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ బ్రయాన్ బెనెట్ (32) టాప్ స్కోరర్. మరుమాని (24), ర్యాన్ బర్ల్ (20), బ్రాడ్ ఎవాన్స్ (19), డియోన్ మైయర్స్ (12) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ 3, ప్రిన్స్ యాదవ్ 2, యశ్ ఠాకూర్ 2, రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. నామమాత్రపు మూడో టీ20 ఆదివారం జరగనుంది. తొలుత భారత బ్యాటర్లలో ఇషాన్ కిషన్ (81; 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు), తిలక్ వర్మ (60లి; 29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ (20), అభిషేక్ శర్మ (8) పరుగులు చేశారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (25) ఫర్వాలేదనిపించాడు. జింబాబ్వే బౌలర్లలో ముజరబాని, నగరవ, బ్రయాన్ బెన్నెట్, న్యూమన్, బ్రాడ్ ఎవాన్స్ తలో వికెట్ పడగొట్టారు. ఇషాన్ కిషన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

On behalf of Published and owned by CHIRIKI LOKESWARA RAO , Published at D.NO: 12-132, B.C. COLONY, VILLAGE PARAWADA, POST & MANDAL, ANAKAPALLI DIST, ANDHRA, ANDHRAPRADESH -531021. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, FLAT.NO: 504, BHARAT TOWERS, 5TH LANE, DWARAKA NAGAR, DISTRICT VISAKHAPATNAM, ANDHRAPRADESH-530018. Editor: CHIRIKI LOKESWARA RAO, (Responsible for selection of news under the PRB Act ) PRGI No: APTEL/2023/88653